# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 18, ఏప్రిల్ 2026 | 16 పేజీలు




# పోలీసులు సాంకేతికతను.. అందిపుచ్చుకోవాలి

## పోలీసు అధికారులతో సమీక్షా సమావేశంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

## కరీంనగర్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న డీజీపీ



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

తెలంగాణ పోలీసు శాఖ నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొనేందుకు కరీంనగర్ కు వచ్చిన డీజీపీ శివధర్ రెడ్డి కమిషనరేట్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ కరీంనగర్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ప్రొబేషనరీ ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన రోజులను ఆయన నెమరువేసుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల సరళి మారుతోందని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ , మాదక ద్రవ్యాల దుర్వినియోగం పెను సవాలుగా మారాయని డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు.

2లో..

## మహిళపై ఎస్పై లైంగిక దాడి.. పోలీసుల కేసు నమోదు..

2లో..



# తులసి వనంలో గంజాయి మొక్క ఈ ఖాకీ

జమ్మికుంట /హుజురాబాద్, ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో నిత్యం పోలీసులు లేని ఈ సమాజాన్ని ఒక్కక్షణమైన ఊహించలేని రోజులివి. అలాంటిది సభ్యసమాజం సిగ్గుపడేలా, కనిపించని నాల్గోవ సింహమే పోలీసు తులసివనంలో గంజాయి మొక్కగా చలామణి అవుతున్న ఈ ఖాకీ కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌కే తలవంపు తెచ్చిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

10వ పేజీలో...



2లో..

# ధర్మపురి క్షేత్రాభివృద్ధి కోసం కృషి చేస్తాం

### రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త

ధర్మపురి క్షేత్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మినరసింహ సదన్ ను శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రూ.5 కోట్ల అంచనాలతో ప్రారంభించిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సదన్ నిర్మాణానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ .1 కోటి మాత్రమే నిధులను విడుదల చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రూ.2.24 కోట్ల నిధులను

## సింగరేణి వారసత్వానికి నగదు చెక్!

### ఉద్యోగానికి బదులు రూ.35 లక్షల వరకు పరిహారం?

### ప్రతిపాదనలపై ప్రభుత్వ కసరత్తు.. త్వరలో అధికారిక ప్రకటన

### మరో కారుణ్య మలుపు దిశగా నల్లసూర్యుల బతుకు చిత్రం

గోదావరిఖని, ప్రభాత వార్త:

సింగరేణి గనుల్లో చెమటోడ్చే కార్మికుల ఖివారసత్వ ఉద్యోగాలఖి విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. భూగర్భంలో ప్రాణాలకు తెగించి బొగ్గును వెలికితీసే కార్మికుడు అనారోగ్యం పాలైనా, ప్రమాదవశాత్తు వికలాంగుడైనా తన స్థానంలో తన వారసుడికి ఉద్యోగం కల్పించే డిపెండెంట్ (కారుణ్య)



2లో..

# కలెక్టర్ కార్యాలయంలో ఉంటేనే

### జిల్లా శాఖ అధికారులు వారి కార్యాలయాల్లో

### కలెక్టర్ ఆఫీసులో లేని సమయంలో జిల్లా అధికారులు కనిపించని వైనం

### జిల్లా అధికారులు కోర్టు పనులు, మండలాలపర్యటనలు అంటూ డుమ్మా

### కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న దరఖాస్తుదారులు

### కొన్ని శాఖలలో హాజరు రిజిస్టర్ ప్రతిరోజు నిర్వహించని వైనం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రజాపాలన ప్రజలకు సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించిన కొందరు అధికారులు మాత్రం సమయపాలన పాటించక నాకేందని కాలం వెళ్లదీస్తున్నారు.జగిత్యాల జిల్లా సమ్మికృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు మాత్రం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉన్నంతసేపు ఉండడం కలెక్టర్ వెళ్ళినాక వెంటనే వెళ్లడం, కొందరు అధికారులు ఏ సమయానికి వస్తారో ఎప్పుడు వెళతారో తెలియకపోవడంతో అవసరాల నిమిత్తం పలు శాఖలకు వస్తున్న ఫిర్యాదుదారులు, దరఖాస్తుదారులు సంబంధిత అధికారులు లేకపోవడంతో జిల్లా వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .

# పోలీసులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**మొదటి పేజీ తరువాయి..**

గతంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మెటా ఫండ్, క్రిప్టో కరెన్సీ వంటి నేరాలు ఇక్కడి నుండే జరిగాయని గుర్తు చేస్తూ, ఇలాంటి ఎమర్జింగ్ క్రైమ్స్ ను ఎదుర్కోవడానికి పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పోలీసులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లాలోని శాంతి భద్రతల పరిస్థితిని, నేరాల తీరుతెన్నులను డీజీపీకి వివరించారు. కమిషనరేట్ పరిధిలో తీసుకుంటున్న భద్రతా చర్యలను డీజీపీ అభినందించారు. కమిషనరేట్ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పలు కేసులలో అత్యంత ప్రతిభ కనబరిచి, నిందితులను గుర్తించి వారికి శిక్షలు పడేలా చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని డీజీపీ ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచినవారికి నగదు రివార్డులను అందజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, ఏసీపీలు, సీఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తులసివనంలో.. గంజాయి మొక్క ఈ ఖాకీ..

**మొదటి పేజీ తరువాయి..**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్గా కొద్ది రోజుల క్రితం ఇక్కడికి బదిలీపై వచ్చిన ఎస్సై శ్రీకాంత్గౌడ్పై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి అత్యాచారం కేసు నమోదైన సంఘటన హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో దావానలంలా వ్యాపించింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఎస్సై శ్రీకాంత్గౌడ్కు వరంగల్ ప్రాంతానికి చెందిన 28సంవత్సరాల వయస్సు గల మహిళతో ఫేస్బుక్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం దినదిన ప్రవర్ధమానం అవుతూ ఇరువురి స్నేహం ఏర్పడింది. ఈ క్రమంలో నిత్యం సామాజిక మాధ్యమాలలో ఇరువురు చాటింగ్ చేస్తూ గంటలు, రోజులు, వారాలు, నెలలు గడిచిపోయాయి. ఈ మధ్యకాలంలోనే పరిచయమైన మహిళ వ్యక్తిగత విషయాలను లోతుగా తెలుసుకున్న జమ్మికుంట ఎస్సై శ్రీకాంత్గౌడ్ ఆమె ఒంటరిగా నివసిస్తుందన్న విషయాన్ని తెలుసుకున్నాడు. ఆమె బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎలాగైన ఆ మహిళను లొంగదీసుకోవాలని పన్నాగం పొందిన ఎస్సై శ్రీకాంత్ పక్కా ప్లాన్ ప్రకారం ఇటీవల శ్రీకాంత్ వరంగల్కు వెళ్లి సంబంధిత మహిళకు ఫోన్ చేసారు. తనను కలవాలని, ముఖ్యమైన విషయాలు మాట్లాడాలని, ఎన్నో కల్లబొల్లి కబుర్లు చెప్పి, ఆ మహిళ ద్వారా లోకేషన్ అడిగి తెలుసుకున్నట్లు సదరు మహిళ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఆమె ఇంటికి వెళ్లిన ఎస్సై శ్రీకాంత్ అక్కడ ఆమెపై, ఆమె ఒంటరితనాన్ని ఆసరగా చేసుకుని ఎవరు లేకపోవడంతో తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని మహిళ పోలీసులకు పేర్కొన్నారు. తనకు అధికారంతో పాటు తనకు ఉన్న బలాన్ని ఉపయోగించుకుని అఘాయిత్యానికి ఒడిగట్టాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఆ తదుపరి తనకు జరిగిన అన్యాయాన్ని తనకు తెలిసిన మహిళ పెద్దలకు చెప్పుకుని ధైర్యం కూడగట్టుకుని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. బాధిత మహిళనుండి సుబేదారి పోలీసులు నిర్దిష్టమైన వాగ్మూలం తీసుకుని ఎస్సై శ్రీకాంత్పై ఫోక్సో చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

**పోలీసుల నీతి.. చట్టానికి దర్పణం..**

ఒంటరి మహిళపై అత్యాచారానికి పాల్పడ్డ ఎస్సై శ్రీకాంత్ గౌడ్పై హన్మకొండ సుబేదారి పోలీసులు నీతిగా, నిజాయితీగా చట్టానికి ఒక దర్పణంగా సదరు పోలీస్ అధికారిపై లైంగికదాడి కేసు నమోదు చేయడాన్ని సమాజంలోని సబ్బండ వర్గాల ప్రజలు పోలీసులను చేతులెత్తి మొక్కుతున్నారు. ఈ సంఘటన ఇటీ కరీంనగర్, అటు వరంగల్ జిల్లాలలో చర్చానీయాంశంగా మారింది. ఎస్సై శ్రీకాంత్గౌడ్ ఎక్కడ పనిచేసిన వివాదస్పదుడుగానే తన సర్వీసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. అటు జగిత్యాలలో, నిన్న గాక మొన్న అటు కరీంనగర్లో అనేక సంఘటనలలో అక్రమ ఇసుక రవాణాలో ఇరుక్కుపోయి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ కొదినద రోజుల క్రితం సస్పెండ్ అయ్యాడు. ఆ సస్పెన్షన్ నుండి పదరాని పాట్లు పడి, ఎట్టకేలకు ఈ నెల 2వ తేదిన శ్రీకాంత్గౌడ్ జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఎస్సైగా ఇవ్వడంతో బాధ్యతలు చేపట్టారు. ఈ నెల 11వ తేది నుండి జమ్మికుంట స్టేషన్ నుండి సెలవు పెట్టి బయటకు వెళ్లిపోయిన ఎస్సై శ్రీకాంత్గౌడ్ 16 రోజులకే ఆయనపై లైంగికదాడి కేసు నమోదు కావడం చర్చానీయంశంగా మారింది.

# సింగరేణి వారసత్వానికి నగదు చెక్!

**మొదటి పేజీ తరువాయి..**



నియామకాలకు స్వస్తి పలికి, ఆ స్థానంలో భారీ నగదు ప్యాకేజీని అమలు చేయాలనే యోచనలో సర్కారు ఉన్నట్లు సమాచారం. గడిచిన కొన్నేళ్లుగా మెడికల్ బోర్డుల చుట్టూ తిరుగుతున్న కార్మికులకు, నియామకాల్లో ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కులకు ఈ ప్రతిపాదన శాశ్వత పరిష్కారం చూపుతుందని భావిస్తున్నారు.

**రూ. 25 లక్షల నుంచి రూ. 35 లక్షల వరకు..**

గతంలో డిపెండెంట్ ఉద్యోగం వద్దు అనుకునేవారికి ఇచ్చే నగదు పరిహారం రూ. 12.50 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు ఉండేది. అయితే, ప్రస్తుత పెరుగుతున్న జీవన ప్రమాణాలు, ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ మొత్తాన్ని భారీగా పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పుడు ఈ ప్యాకేజీని కనిష్ఠంగా రూ. 25 లక్షల నుండి గరిష్ఠంగా రూ. 35 లక్షల వరకు పెంచేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**ఉద్యోగం వద్దు అనుకునే వారికే వర్తింపు..**

ఈ విధానం అందరికీ తప్పనిసరి కాదని, కేవలం ఎవరికైతే సింగరేణిలో ఉద్యోగం చేయడం ఇష్టం లేదో లేదా గనుల వద్ద క్లిష్ట పరిస్థితుల్లో పని చేయలేమని భావిస్తారో.. అటువంటి వారసులకు మాత్రమే ఈ నగదు ప్యాకేజీని ఒక ఐచ్ఛికంగా ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల వయసు మళ్లిన తల్లిదండ్రులకు ఆసరాగా ఉండేందుకు, బయట సొంత వ్యాపారాలు లేదా స్థిరాస్తులు ఏర్పాటు చేసుకోవడానికి ఈ మొత్తం ఉపయోగపడుతుందని అధికారులు విశ్లేషిస్తున్నారు.

**మౌలిక సమస్యలకు పరిష్కారం దిశగా..**

సింగరేణిలో కారుణ్య నియామకాల పేరుతో జరుగుతున్న జాప్యం, మెడికల్ అన్ఫిట్ ప్రక్రియలో ఎదురవుతున్న అవినీతి ఆరోపణలు, కోర్టుల చుట్టూ తిరుగుతున్న వివాదాలకు ఈ ఖనగదు మంత్రంఖ ఒక పరిష్కారం కాగలదని మేనేజ్మెంట్ భావిస్తోంది.

**భారం తగ్గేనా?**

వారసత్వ ఉద్యోగాల ద్వారా సంస్థపై పడే దీర్ఘకాలిక పెన్షన్ మరియు ఇతర అలవెన్సుల భారం ఈ భారీ ప్యాకేజీతో కొంతమేర తగ్గే అవకాశం ఉంది.

**కార్మికుల స్పందన**

ఈ నిర్ణయంపై కార్మికుల్లో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొందరు ఉద్యోగమే శాశ్వత భద్రత అని భావిస్తుండగా, మరికొందరు లక్షల్లో నగదు వస్తే పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు ఆసరాగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. సింగరేణి గనుల్లో కొత్త వెలుగులు నింపే దిశగా ప్రభుత్వం తీసుకోబోయే ఈ నిర్ణయం.. గని కార్మికుల జీవితాల్లో ఎలాంటి మార్పులు తెస్తుందో వేచి చూడాలి. ఈ ప్రతిపాదనలపై అధికారిక ఉత్తర్వులు వెలువడితేనే దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ధర్మపురి క్షేత్రాభివృద్ధి కోసం కృషి చేస్తాం

**మొదటి పేజీ తరువాయి..**

విడుదల చేయించినట్లు పేర్కొన్నారు. ధర్మపురి క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భక్తుల సౌకర్యం కోసం విఐపి గదులతో పాటు సామాన్య భక్తుల కోసం 60 గదులు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు వివరించారు. అలాగే ఇట్టి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి సదన్ ను పరిశుభ్రంగా ఉంచడానికి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సిబ్బందిని నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, తహసిల్దార్ శ్రీనివాస్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఉంటేనే...

**మొదటి పేజీ తరువాయి..**

కలెక్టర్ కార్యాలయంలో సుమారు 72 కార్యాలయాలు ఉన్నాయి. కాగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చి మండలాల పర్యటనలకు వెళ్లడం లేదా సెలవులో వెళ్లడం తో ఇదే అదనగా భావించిన కొందరు జిల్లా అధికారులు కోర్టు పనుల మీద వెళ్ళామని, మండల పర్యటనకు వెళ్లామని , ఆఫీస్ పని మీదనే హైదరాబాద్ వెళ్ళామని ఇలా అనేక కారణాలు చెబుతూ కొందరు జిల్లా అధికారులు సక్రమంగా కార్యాలయాలకు రాకుండానే తమ సొంత పనులు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. కొన్ని శాఖల జిల్లా అధికారులు మాత్రం సెలవులు అడగకుండానే లీవ్ లెటర్ ఉన్నత అధికారులకు సమర్పరచకుండానే తమ తమ సొంత పనుల కోసం ఇతర ఊర్లకు ఇతర ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుంది. కొందరు అధికారులు మాత్రం ఒక రోజు రెండు రోజులు రాకుండానే హాజరు రిజిస్టర్లో సంతకాలు పెట్టి ఉద్యోగానికి వచ్చినట్లుగా చూపుతున్న అని సమాచారం. పలు కార్యాలయాల్లో సిబ్బందినిరక్ష్యం...పలు కార్యాలయాల్లో కార్యాలయ సిబ్బంది కార్యాలయానికి ఫిర్యాదు లేదా దరఖాస్తుకోవడానికి వచ్చిన దరఖాస్తుదారులు జిల్లా అధికారి ఉన్నారా అని అడిగితే మాకు తెలియదు మాకు చెప్పి పోలేదు ఎక్కడున్నాడో ఎటుపోయినాడు, మాకు చెప్పి పోతాడా అంటూ అసహనం వ్యక్తం చేస్తూ సక్రమంగా సమాధానం ఇవ్వకపోవడం తో పాటు ఈ ఫిర్యాదు తీసుకోండి అని ఇస్తే పెద్దసారు కే ఇవ్వండి మేము ఇస్తే బాగోదు, ఎందుకు తీసుకున్నావు అని అంటారు అని కార్యాలయ సిబ్బంది దరఖాస్తుదారులతో తెలుపడంతో చేసేదేమీ లేక దరఖాస్తుదారులు తిరిగిపోతున్నారు. కొందరు అధికారులు మాత్రం సమయపాలన పాటిస్తున్నారు... జిల్లా కలెక్టర్ కార్యాల యం లో సుమారు 72 శాఖలు ఉండగా అందులో 25 శాతం మంది జిల్లా అధికారులు సమయపాలన పాటిస్తూ సక్రమంగానే విధులు నిర్వహిస్తూ ఉండగా మిగతా జిల్లా శాఖ అధికారులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా ప్రజలలోకి తీసుకెళ్లకపోవడం అర్హులైన వారికి అందజేయడంలో విఫలమవడమే కాకుండా కార్యాలయానికి సమయపాలనకు రాకపోవడం హైదరాబాదులో కోర్టు కేసులో ఉన్నామని ఇతర మండలాల్లో పర్యటన చేస్తున్నామని ఆఫీస్ పని మీదనే తిరుగుతున్నామని అంటూ జిల్లా కార్యాలయానికి రాకుండానే రెండు మూడు రోజుల దాకా బయటనే కాలం వెళ్లదీస్తున్నట్లు కొందరు జిల్లా అధికారుల చెప్పడం గమనార్హం. మరికొందరు జిల్లా అధికారులు జిల్లా కార్యాలయానికి వస్తారు కలెక్టర్ ఉన్నంత సేపు ఉండడం కలెక్టర్ వెళ్ళినాక వెంటనే వెళ్లిపోవడం కలెక్టర్ సత్య ప్రసాదు సెలవులో వెళితే కార్యాలయానికి కొందరు అధికారులు మొత్తానికే రావడం లేదని పలువురు అధికారులే పేర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి..జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధికారులు పనితీరు సమయానికి రాకపోవడం తో పాటు ఆఫీస్ పని మీదనే ఇతర ప్రాంతాలలో ఉన్నామని తెలపడం హాజరు రిజిస్టర్లో రెండు మూడు రోజులైనా సంతకాలు పెట్టకపోవడం తో పాటు కొన్ని శాఖలో సిబ్బంది దురుసుగా ప్రవర్తించడం, ఫిర్యాదు చేయడానికి లేదా దరఖాస్తు చేయడానికి వచ్చిన దరఖాస్తు దారులు పట్ల సరైన సమాధానం ఇవ్వకపోవడం తదితర విషయాలు జిల్లా కార్యాలయా ఆలయాల్లో అనేకంగా జరుగుతున్నాయి ఇట్టి అనేక విషయాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాలో జిల్లా అధికారులు సక్రమంగా విధులు నిర్వహించేలా , సమయపాలన పాటించేలా , కార్యాలయానికి వచ్చిన అనేక ఫిర్యాదులు పరిష్కరించేలా, ప్రభుత్వం అందజేసే సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే వైఖరికి నిరసనగా కాంగ్రెస్‌కు రాజీనామా

**-కొడిమ్యాల మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండలంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. పార్టీకి దీర్ఘకాలంగా సేవలందించిన సీనియర్ నాయకుడు పిడుగు ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాను 2006 నుంచి 2011 వరకు ఎంపీటీసీగా, 2013 నుంచి 2018 వరకు సర్పంచ్‌గా పనిచేసి ప్రజల మన్ననలు పొందినట్లు గుర్తుచేశారు. 2014లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి అప్పటి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేసినట్లు తెలిపారు. 2019లో జెడ్పీటీసీగా పోటీ చేయాలని పార్టీ సూచించిన వేల టీఆర్‌ఎస్‌తో గట్టి పోటీ ఉన్నప్పటికీ పార్టీ కోసం కష్టపడ్డానన్నారు. ఎమ్మెల్యే సత్యం గెలుపు కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించానని, తన పాత్ర కూడా గెలుపులో కీలకమని పేర్కొన్నారు. అయితే సర్పంచ్ జనరల్ రిజర్వేషన్ వచ్చినప్పుడు తనకు అవకాశం ఇస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఆ మాట నిలబెట్టుకోలేదని ఆరోపించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నప్పుడు వారిలో ఒకరిని ఏకీకృతం చేసి పార్టీకి లాభం చేకూర్చాల్సిన బాధ్యత ఎమ్మెల్యే తీసుకోలేదని విమర్శించారు. ఇతర మండలాలను పక్కనపెట్టి కొడిమ్యాల మండలంలోనే ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ఒక అభ్యర్థికి మద్దతు ఇవ్వడం పార్టీకి నష్టం కలిగించిందని అన్నారు. కాంగ్రెస్



అభ్యర్థులకు మద్దతు ఇవ్వకుండా వేరే వారికి సపోర్ట్ చేసిన వారిని బెదిరించారని ఆరోపించారు. రైతుల సమస్యలను, ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని విమర్శించారు. కొడిమ్యాలలో పంపి హౌస్ వద్ద కాలువపై బ్రిడ్జి నిర్మాణ హామీని కూడా నెరవేర్చలేదని తెలిపారు. పూడూరు గ్రామంలోని ఖాదీ బోర్డు కార్యాలయం విషయంపై కూడా ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను మార్చారని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంలో రహస్య ఒప్పందం ఏమిటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా, అనుచరుల కోసమే పనిచేస్తున్న నాయకత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజా తీర్పు మార్పుకు దారితీస్తుందని హెచ్చరించారు. తన రాజీనామా పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు అందజేస్తానని వెల్లడించిన ప్రభాకర్ రెడ్డి తన వెంట సుమారు 200 మంది కార్యకర్తలు ఉన్నారు.

# విఆర్‌ఏల స్థానంలో వారసులకు ఉద్యోగాల విషయమై ఆర్డీవోకు వినతి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో విఆర్‌ఎలకు పేస్కేల్,వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించగా..అట్టి హామీలను అమలు చేయాలని పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో నరసింహ రావు కు శుక్రవారం విఆర్‌ఎలు వినతిపత్రం అందచేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె పోరాటం ఫలితంగా గత ముఖ్యమంత్రి, రెవెన్యూ అధికారుల సమక్షంలో విఆర్ఎ జెఏసి నాయకులతో చర్చలు జరిపి జీఓ నెం.81, 85లను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది విఆర్‌ఎల్లో డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్ గా, ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్ లు గా, పదవ తరగతి లోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్,రెవెన్యూ శాఖతో పాటు,మున్సిపల్, ఇరిగేషన్,మిషన్ భగీరథ, విద్యా,వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 16,758 మంది విఆర్‌ఎలను ప్రభుత్వం సర్దుబాటు చేసింది.కానీ మిగతా 3,797 మంది విఆర్ఎ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 2 సం++లుగా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మెటుపల్లి డివిజన్ వీఆర్‌ఏ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జీఓ నెం.81, 85 ప్రకారం వారసులకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో 2 సరౌాలుగా ఎదురు చూస్తున్నా,జీఓలు ఇచ్చిన తర్వాత ఉద్యోగం రాకపోతుండా అని కొందరు, తండ్రి ఉద్యోగం కోసం అన్నదమ్ములకు ఉన్న అర ఎకరం, ఎకరం భూమిని రాసి ఇచ్చారు.మరికొందరు అప్పులు చేసి తమ సోదరులకు లక్షల రూపాయలు వాటా క్రింద ఇచ్చారు. ఉద్యోగం రాక చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా, మానసికంగా వీరి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా .. కొందరు మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 340 మందికి పైగా విఆర్‌ఎలు మరణించారని,ఇంకా అనేకమంది విఆర్‌ఎలు అనారోగ్యాలకు గురవుతున్నారని, ఈవిషయమై పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులను,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ లను , రెవెన్యూ అధికారులను కలిసి దండం పెట్టి మా సమస్యలు విన్నవించినా, పలు రూపాల్లో నిరసనలు తెలిపినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన కనిపించలేదని పేర్కొన్నారు.రెవెన్యూ కార్యాలయాల్లో 2 సం.లుగా 20,555 మంది చేసే పనులను, ప్రస్తుతం 3,797 మంది వీఆర్‌ఏ లు చేస్తున్నారని, రెవెన్యూ సదస్సులో రైతుల నుండి వచ్చిన 8.9 లక్షల దరఖాస్తులు పరిశీలనలో ప్రధాన పాత్ర పోషిస్తున్నామని, అనారోగ్యంపాలైన తండ్రుల స్థానంలో వారి వారసులు కొందరు విఆర్‌ఎలుగా 10 సరౌాలకు పైగా విధులు నిర్వహిస్తున్నామన్నారు.61 సం.ల విఆర్‌ఎ వారసులకు ఉద్యోగం ఇవ్వడం ఫలితంగా చదువుకున్న యువత, అనుభవం అర్హతలున్నవారు రెవెన్యూ వ్యవస్థలోకి వస్తారని,ప్రభుత్వ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని వారసత్వ విఆర్‌ఎల సేవలు రెవెన్యూ వ్యవస్థకు తోడవుతాయని ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు . కొత్తగా ఉద్యోగాలు ఇవ్వాల్సిన పని లేకుండా తండ్రుల స్థానంలో వారి వారసులకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వాలన్నారు.కావున 61 సరౌాలు వయస్సు పైబడిన 3, 797 మంది వీఆర్‌ఏ వారసులకు వారి తండ్రి స్థానంలో ఉద్యోగ ఉత్తర్వులు ఇచ్చి,దళిత,బలహీనవర్గాలకు చెందిన కుటుంబాలను ఆదుకోవాలని ఆర్డీవో ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో వీఆర్‌ఏ యూనియన్ నాయకులు నేరెళ్ల సురేందర్, ఈర నారాయణ, కావలి సురేందర్,నితిన్,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం ట్రాక్టర్ బోల్తా పడి
# యువ రైతు దుర్మరణం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామానికి చెందిన యువ రైతు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోర్లా పడిన ఘటన లో మరణించిన ఘటన ఆ కుటుంబం లో తీరని విషాధాన్ని నింపింది.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం పది గంటల సమయంలో కాటం కిషన్ రెడ్డి (28)అను యువ రైతు తన ఏపీ 01 డబ్ల్యూ 9867 నంబరు గల ట్రాక్టర్‌తో తన పొలం వద్దకు వెళ్లి వరి ధాన్యం ట్రాక్టర్‌లో లోడ్ చేసుకుని వస్తుండగా, కాటం కుంట చెరువు పైకి వస్తున్న సమయంలో కట్ట ఎత్తుగా ఉండటం వల్ల తాను నడుపుతున్న ట్రాక్టర్‌పైకి ఎక్కలేక వెనక్కి జారి, ఎడమ



వైపున ఉన్న పెద్ద బావి బొందలో పడిపోయాడు.ఆ సమయంలో ట్రాక్టర్ ఇంజిన్ కింద పడటంతో, అతని తలకు రెండు వైపులా నడుము భాగంలో తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనను గమనించిన రేకుల శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా, వారు సంఘటన స్థలానికి వెళ్లి చూసేసరికి కిషన్ రెడ్డి మరణించి ఉన్నాడు.మృతుడి తండ్రి కాటం లింగారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూలం పృథ్వీదర్ గౌడ్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ రైతులు తాము పండించిన ధాన్యాన్ని తరలించే సమయం కాబట్టి ట్రాక్టర్, ఇతర వాహనాలు నడిపేటప్పుడు కనీస జాగ్రత్తలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని ఎస్సై కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

# చెల్గల్ శివారులో వ్యక్తి ఆత్మహత్య

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెల్గల్ గ్రామ శివారులో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు.పోలీసుల వివరాల ప్రకారం.బీహార్ రాష్ట్రం వైశాలి జిల్లా భతహి గ్రామానికి చెందిన తున్‌తున్ రామ్ 52,చెల్గల్ గ్రామ శివారులోని ఒక పెట్రోల్ బంక్ సమీపంలో పంచర్ షాపు నిర్వహించుకుంటూ జీవిస్తున్నాడు.గత కొంతకాలంగా మద్యానికి బానిసై గురువారం రాత్రి ,షాపులో ఉరి వేసుకొని చనిపోయాడని మృతుని అన్న కుమారుడు లడ్డూ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్...రిమాండ్

వీణవంక,ప్రభాత వార్త :




వీణవంక మండలములో పలు గుళ్లలో వరుస దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి నీ అరెస్ట్ చేసి,రిమాండి కు తరలించినట్లు రూరల్ సీఐ లక్ష్మి నారాయణ,ఎస్సై తిరుపతి శుక్రవారం తెలిపారు.పోలీస్ ల కథనం ప్రకారం మండలములోని కోర్కల్ గ్రామములోని ఎల్లమ్మ,పెద్దమ్మతల్లి,కొండపాకలోని రేణుక ఎల్లమ్మ ,పెద్దమ్మ ,గంగారం ..ఎలబాక గ్రామాల మధ్య పెద్దమ్మ గుళ్లలో మంచిర్యాల జిల్లాకు చెందిన కుంటాల భీమయ్య అతని సహచరుడు మడిక నర్సయ్య అలియాస్ చిరంజీవిలు గుళ్ల థాలాలు పగుల గొట్టి బంగారం,వెండి,నగదును అపహరించుకపోయే వారు,వీరిలో నర్సయ్య దొంగతనం చేసేవాడని,భీమయ్య కపాలగా ఉండి , గత నెల రోజుల క్రితం వరుస దొంగతనాలకు పాల్పడివచ్చిన డబ్బును తాగుడుకు, జల్సాలకు ఖర్చు చేసేవాడని,కొన్ని వస్తువులు నర్సయ్య దగ్గర ఉన్నట్లు విచారణలో భీమయ్య ఒప్పుకున్నాడనిఎస్సై ఆవుల తిరుపతి శుక్రవారం తెలిపాడుగురువారం రాత్రి భీమయ్య మరల దొంగతనం చేయుటకు రెడ్డిపల్లి వైపు తిరుగుతూ రెక్కీ చేస్తూ అనుమానాస్పదంగా తిరుగుతుండగా భీమయ్యను అదుపులోకి తీసుకొని,అతని వద్ద నుండి వేయి నగదు స్వాధీనము చేసుకొని, కాగా నర్సయ్య పరారీలో ఉండగా,భీమయ్యను అరెస్ట్ జైలు తరలించినట్లు ఎస్సై తెలిపారు

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

-సర్పంచ్ పొనకంటి వెంకట్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సర్పంచ్ పొనకంటి వెంకట్ అన్నారు. మండలంలోని వర్షకొండ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ పొనకంటి వెంకటి మాట్లాడుతూ.. మన గ్రామంలోని పిల్లలను మన పాఠశాలలోనే చేర్పించండి అని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఒత్తిడి లేని, నాణ్యమైన విద్య లభిస్తుంది అని వివరించి ప్రభుత్వ పాఠశాలపై విశ్వాసంతో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ అచ్చ విజయ భాస్కర్, వర్షకొండ హైస్కూల్ హెడ్ మాస్టర్ రాజేందర్, ఇబ్రహీంపట్నం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అల్పాహారం పథకం విఫలమవుతుంది

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి పాలు, అల్పాహారం అందించాలనే నిర్ణయం శుభపరిణామమని, అయితే నిధుల విడుదల పాత పద్ధతిలో ఉంటే ఈ పథకం పూర్తిగా విఫలమవుతుందని ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపవద్దని ప్రభుత్వం చెబుతోందని, ప్రభుత్వ బడుల్లో పాలు, అల్పాహారం అందించడం మంచిదే కానీ మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనం పెంచి, పాలకు సంబంధించిన పూర్తి నిత్యావసర వస్తువులు, వంట సామగ్రిని పాఠశాలలు ప్రారంభం లోపే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకు రెండు రూపాయలు, అల్పాహారానికి పది రూపాయలు అని పాత పద్ధతిలో డబ్బులు చెల్లిస్తే పథకం విఫలమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## అబాకస్ లో టాలెంట్ చాటిన కృష్ణవేణి విద్యార్థులు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అబాకస్ డిస్ట్రిక్ట్ స్థాయి పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు మొత్తం 2 గోల్డ్ మెడల్స్, 1 సిల్వర్ మెడల్ మరియు 5 సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. అడ్లగట్ట హర్షిణి గోల్డ్ మెడల్, గుగ్గిళ్ల హన్విత్‌సిల్వర్ మెడల్ సాధించారు. కర్ర్యూరి అలేఖ్య, చిపిరిచెట్టి మణీష్, గడ్డం సర్షిత, అడ్లగట్ట హర్షవర్ధన్, బైరా సాత్విక ఎల్లాల శ్రీజన్ సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుందరపు మహేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, పట్టుదల వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షి ంచారు.

## కువైట్ నుండి ఇంటికి వచ్చిన రెండు రోజులకే గుండెపోటుతో మృతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



భీమారం మండలం లోని మన్నెగూడెం గ్రామానికి చెందిన పిల్లి శ్రీనివాస్ (46) గత కొన్ని సంవత్సరాలనుండి కువైట్ లో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. విసా గడువు ముగియగా రెండు రోజుల క్రితం కువైట్ నుండి ఇంటికి వచ్చాడు. శుక్రవారం ప్రొద్దున ఛాతిలో నొప్పి ఉందని కుటుంబసభ్యులకు తెలుపగ హుటాహుటిన జగిత్యాల హాస్పిటల్ తరలించాలోపే మార్గమధ్యలో హార్ట్ అటెక్ తో చనిపోయారు . ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యుల రోధనాలు మిన్నంటాయి. మృతునికి ముగ్గురు పిల్లలు, భార్య వున్నారు అతి చిన్న వయసులో హార్ట్ అటెక్ రావడం చాలా బాధాకరం అని ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు స్థానికులు కోరుతున్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్డిఓకు వినతి

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి తరఫున, ఉద్యోగుల వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రెండవ పీఆర్సీని 51 శాతం ఫిట్‌మెంట్‌తో తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు మరియు ఉపాధ్యాయుల కోసం హెల్త్ స్కీమ్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు. పదమూడు వేల పైచిలుకు ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బిల్లులను ఒకేసారి విడుదల చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ ను అమలు చేయాలని, ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు కుమారస్వామి, సంపత్, నునావత్ రాజు, జిపిఓ జిల్లా అధ్యక్షులు రాకేష్, రుద్రమాణిక్యం, ట్రెజరీ అధికారినీ లావణ్య, ఏఈ షిరాజ్,ప్రభు, అబ్దుల్ వాజిద్, నవీన్, పూర్ణచందర్, సర్తాజ్, దామోదర్, రాజేష్, వినోద్, నారాయణ, రత్నాకర్, సృజన్, నగేష్ , శ్యామ్, గోపి, వైశాలి, అనూష , గంగాధర్,మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అమావాస్య రోజున అన్నదానం పరమోత్తమం

**బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి**

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ కార్యక్రమం భక్తి, సేవ, సమర్పణకు ప్రతీకగా జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ డా. బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు ఆధ్యాత్మిక సందేశం అందజేశారు. "అన్నదానం అన్నింటిలోకెల్లా శ్రేష్ఠమైన దానమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అంటే దేవునికి నైవేద్యం సమర్పించినట్లేనన్నారు. అమావాస్య రోజున చేసే ఈ సేవ పితృదేవతలను సంతృప్తి పరచి, కుటుంబాలకు శాంతి, శ్రేయస్సు తీసుకొస్తుందన్నారు. ఆలయంలో అర్చకులు పాలెపు కార్తీక్ భరద్వాజ్ శర్మ వైదిక నిర్వహణలో గోపూజ, అన్నపూర్ణ మాత పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డయన్నారు. అన్నపూర్ణ మాత ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ ప్రారంభమై, సుమారు 1200 మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు. "ఎవరూ ఆకలితో ఉండకూడదు" అనే మహత్తర సంకల్పంతో నిర్వహించిన ఈ కార్యక్రమం, పితృదేవతల తృప్తికి అంకితమై సమాజంలో సేవా స్ఫూర్తిని మరింత బలపరిచిందన్నారు. ఈ కార్యక్రమంలోసనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్,కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, కోశాధికారి మంచాల రమేష్, కమిటీ సభ్యులు శ్రీపతి రమేష్, పల్లెర్ల మహేందర్, కముటం సదాశివ, కట్కం రంజిత్, మంచాల రాజలింగం, మహాదేవ స్వామి ఆలయం అధ్యక్షులు చెన్నవేని రాములు, స్వచ్ఛందంగా సేవకులు అడువాల ప్రభాకర్, అలిమి బుచ్చన్నా, అల్లాడి మహేష్, ఆడెపు నరేష్, గెల్లె గంగాధర్, గెల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి



కథలాపూర్ ప్రభాతవార్త.

కథలాపూర్ మండల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జె.ఏ.సి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమం కథలాపూర్ మండలంలో విజయవంతమైంది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పి.ఆర్.సి అమలు, డి.ఏ బకాయిల విడుదల, సి పి ఎస్ రద్దు, పెండింగ్ బిల్లులు. ఇతర సర్వీస్ నిబంధనల పరిష్కారం కోసం ఈ నిరసన చేపట్టారు. మండలంలోని వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి, నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన తహసీల్దార్ రమేష్ ఉద్యోగుల విన్నపాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. జె.ఏ.సి నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. మండల జె.ఏ.సి బాధ్యులు, వివిధ సంఘాల నాయకులు మరియు ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## గ్రామ గ్రామానికి బౌద్ధ ధమ్మ పదం విజయవంతం చేయాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామానికి బౌద్ధ ధమ్మ పదం కార్యక్రమం విజయవంతం చేయాలని బిఎస్ఐ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెట్టు దాస్ శుక్రవారం తెలిపారు. బుద్ధుని బోధనలు కరుణ మైత్రి శీలం సంఘం పేరుతో వచ్చే నెల 2 వ తేదీ నుండి 7 తేదీ వరకు ఎంపిక చేసిన గ్రామాలలో బౌద్ధ ధమ్మ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజకు బుద్ధుని ప్రవచనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బౌద్ధా చార్యులు బంతే సత్య బోధి వారిచే ప్రవచనాలు ఉంటాయని, చివరి రోజు జిల్లా కేంద్రంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ బౌద్ధ ధమ్మ ప్రచారకులు భారతీయ బౌద్ధ సభ బొంబాయి (మహారాష్ట్ర కార్యదర్శి) చంద్ర బోధి పాటిల్ , బోపాల్ రాష్ట్ర బి.ఎస్.ఐ అధ్యక్షులు మాన్య కాన్షిరాం, ఉజ్వల్ కుమార్ (బీహార్ ర్నాష్ట్ర)చే ప్రవచనాలు ఉంటాయని అందరూ సహకరించి విజయవంతం చెయ్యాలని కోరారు

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

**ప్రభుత్వ విప్ విజయరమణ రావు**

ఎలిగేడు, ప్రభాతవార్త:



ఈనెల 20వ తేదీ సోమవారం నాడు మంథని నియోజకవర్గం కాటారం మండల కేంద్రంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభను భారీ సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో జూలపల్లి, ఎలిగేడు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను సఫలం చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జూలపల్లి, ఎలిగేడు మండలాల పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవోదయ సీటు సాధించిన విద్యార్థి కి ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో శుక్రవారం జూపిటర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఐదవ తరగతి చదివిన ఎలిగేటి అయాన్స్ చంద్ర నవోదయ సీటు ఫలితాలు రావడం వల్ల నవోదయ సీటు సాధించడంతో స్థానిక నాయకులు విద్యార్థిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతకుల అనూష,ఉప సర్పంచ్ కొప్పుల మహేష్, వార్డు సభ్యులు ఎండి.అంకుష్,మెరుగు రమేష్,ఎదుల్ల కనకయ్య, మల్లెత్తుల నరసయ్య,ఆవుల రాజు,గ్రామ పాలకవర్గం సభ్యులు, ఎలిగేటి శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య,నాయకులు పాతకుల అనిల్,అమరగాని ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలి

## -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రిలో కొనసాగుతున్న పోస్టుమార్టం పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను



పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను పరిశీలించి మరింత పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తేజస్వి సూర్య వ్యాఖ్యలపై ఆగ్రహం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఎంపీ తేజస్వి సూర్యపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణను పాకిస్తాన్‌తో పోల్చడాన్ని ఖండిస్తూ పలువురు నాయకులు, సామాజిక కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థులు, యువత ప్రాణత్యాగాలు చేసి సాధించిన స్వరాష్ట్రాన్ని అవమానించడం అనుచితమని వారు పేర్కొన్నారు. మండే మంటల్లో ప్రాణాలు కోల్పోయిన అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ, ఆ బాధను అర్థం చేసుకోవాలని సూచించారు.స్వరాష్ట్ర సాధనలో అన్ని వర్గాల ప్రజలు ఏకమై పోరాడి తెలంగాణను సాధించుకున్నామని, అలాంటి రాష్ట్రాన్ని ఇతర దేశాలతో పోల్చడం ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి గతంలో చేసిన రాజకీయ హామీలను గుర్తుచేస్తూ, వాటిని అమలు చేయలేదని విమర్శించారు. మహిళల అంశాలపై చేసిన పూర్వ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత వ్యాఖ్యలపై కూడా ప్రశ్నలు లేవనెత్తారు.తెలంగాణ ఉద్యమంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, విద్యార్థుల చదువులపై పడిన ప్రభావం, ఆర్థిక ఇబ్బందులను ప్రస్తావిస్తూ, రాష్ట్రాన్ని అవమానించే వ్యాఖ్యలను ఇకపై సహించబోమని హెచ్చరించారు.ఈ మేరకు సంగాల పద్మారావు తన ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ తెలంగాణ గౌరవాన్ని కాపాడాలని కోరారు.

# వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**



జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్దేశిత గడువుల్లోనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలుగకుండా కేంద్రాల వద్ద టెంట్లు, త్రాగునీరు, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు.అలాగే, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయాలు లేకుండా తగినన్ని గన్నీ సంచులు, తూకపు యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వం అందించిన చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని సామాగ్రి సమగ్రంగా ఉందో లేదో పరిశీలించి, పరికరాలు సక్రమంగా పనిచేసేలా ముందస్తు తనిఖీలు చేయాలని సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని, ధాన్యం స్వీకరణలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు మహేష్, మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తుకు చదువు ప్రాధాన్యం

**మంథని ప్రభాతవార్త:**



విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుకు చదువు చాలా ముఖ్యమనిప్రణాళిక బద్ధంగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు కర్రు సురేష్, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ గుప్తా, మంథని ప్రఖండ అధ్యక్షుడు రావుల సతీష్ లు అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పెండ్యాల శ్రీనిధి ని మంథని విశ్వహిందూ పరిషత్ నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన మంథని ప్రాంత విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మార్కులనే కొలమానంగా కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శ్రీనిధి లాంటి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంలో అధ్యాపకులు ప్రముఖ పాత్ర పోషించారని వారిని కూడా అభినందిస్తున్నామన్నారు. విద్యార్థులు పట్టుదల, ప్రణాళికతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు దొంతుల కుమార్, కృష్ణారెడ్డి, కేశవులు, విహెచ్పి సత్సంగ్ ప్రముఖ కొమురవెల్లి హరీష్ గుప్తా, ధర్మ జాగరణ సమితి నాయకుడు కనుకుంట్ల స్వామి. విహెచ్పి నాయకులు మాదాడి నరేందర్ రెడ్డి, కజ్జపు శ్యామ్, గుండా శ్రీనివాస్, కొమురవెల్లి తిరుపతి లలో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ పాఠశాలల పనితీరు మెరుగుపడాలి

## -జిల్లా కలెక్టర్ హరిత

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

పీఎంశ్రీ పాఠశాలల్లో విద్యా బోధన పురోగతి సాధించాలని కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి లలితతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిల్లాలోని 18 పాఠశాలలను పీఎం శ్రీ కింద ఎంపిక చేసి పాఠశాలలో మౌలిక వసతుల కల్పన నిర్వహించడం, విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడం, నాణ్యమైన బోధన అందించడం, పాఠశాలల పని తీరు మెరుగు పరచడం కొరకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. వాటిని సక్రమంగా వినియోగించి పురోగతి సాధించాలన్నారు. కొన్ని పాఠశాలలలో



విద్యార్థుల సంఖ్య క్రమంగాతగ్గడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత రెండు సంవత్సరాల నిధులు, ఖర్చు పెట్టిన వివరాలను శనివారం లోపు అందించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పీఎం శ్రీ పాఠశాలల పనితీరులో పురోగతి సాధించాలన్నారుఈ సమీక్ష సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండలం కొలనూర్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ మీడియాతో మాట్లాడుతూ బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య నిన్న పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్‌తో పోల్చడం అత్యంత అవమానకరమని, ఇది తేజస్వీ సూర్య అవగాహన లేని వ్యాఖ్యలకు నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధన కోసం ఆరు దశాబ్దాల పాటు ప్రజలు ఆత్మగౌరవ పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమంలో 369 మంది మరవీరులు తమ ప్రాణాలను అర్పించారని, అలాగే మలి దశ ఉద్యమంలో 1200 మంది అమరవీరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాతూరి రాజేశం , జిగురు రాజేందర్ , నారాయణ రెడ్డి ,మల్లయ్య , గాజుల శివ శంకర్ , బండి ప్రభాకర్ , శ్రీనివాస్ , రాజయ్య పాల్గొన్నారు.

# విశ్వభారతికి 'శిక్షా అవార్డు' గౌరవం

## సౌత్ ఇండియా స్థాయిలో జోనల్ అవార్డు సాధన

**ఎన్ టి పి సి, ప్రభాతవార్త:**

స్థానిక ఎన్టీపీసీ విశ్వభారతి విద్యాసంస్థలు ప్రతిష్ఠాత్మక 'శిక్షా అవార్డు'ను అందుకొని మరోసారి తమ ప్రతిభను చాటుకున్నాయి. లీడ్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షా కార్యక్రమంలో భాగంగా సౌత్ ఇండియా విభాగంలో విశ్వభారతికి జోనల్ అవార్డు లభించడం విశేషం.విద్యార్థుల విద్యా ప్రగతి, ఉపాధ్యాయుల బోధనా విధానాలపై నిర్వహించిన సమగ్ర సర్వేలో విశ్వభారతి విద్యార్థులు, ఉపాధ్యాయులు కనబరిచిన ప్రతిభను గుర్తించిన సంస్థ ఈ అవార్డును ప్రకటించింది. హైదరాబాద్‌లోని నోవాటెల్ కన్వెన్షన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో



విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, డైరెక్టర్ ప్రణయ్ కుమార్, లీడ్ కోఆర్డినేటర్ బి. సునీత ఈ అవార్డును స్వీకరించారు. లీడ్ ఇంటర్నేషనల్ గ్రూప్ సీఈఓ సుమిత్ మిన్హా, శ్రీకాంత్ వర్మలు అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ యాదగిరి గౌడ్ మాట్లా డుతూ ఉపాధ్యాయుల నిరంతర శ్రమ, విద్యా ర్థుల ప్రతిభ ఈ గౌరవానికి కారణమని తెలి పారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిం చేందుకు కృషి కొనసాగిస్తామని చెప్పారు. హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్‌లు మాట్లాడుతూ సౌత్ ఇండియా స్థాయిలో అవార్డు రావడం ప్రాంతానికి గర్వకారణమని, విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీస్తూ ఇంకా మెరుగైన ఫలితాలు సాధిస్తామని వెల్లడించారు.

# గోల్డెన్ అవర్ లో స్పందిస్తేనే ప్రాణాలను కాపాడవచ్చు

## గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** గోల్డెన్ అవర్ లో స్పందిస్తేనే ప్రాణాలను కాపాడవచ్చని గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన మొదటి గంటలో తీసుకోవాల్సిన చర్యలు, ఫస్ట్ ఎయిడ్ ప్రాధాన్యతను వివరించారు. గాయపడిన వారికి తక్షణ సహాయం అందించడం, బాధితులను సురక్షితంగా ఆసుపత్రికి తరలించే విధానాలపై శిక్షణ ఇచ్చారు. గోల్డెన్ అవర్ లో సరైన విధంగా స్పందిస్తే బాధితులకు, వారి కుటుంబాలకు అండగా నిలవవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎసఐ రమేష్, పోలీస్ సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు, వీ లవ్ ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొని అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ పద్ధతులపై అవగాహన పొందారు.

# నేడు జగిత్యాలకుమాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు రాక

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు శనివారం జగిత్యాలకు రానున్నారు. జగిత్యాల కు మధ్యాహ్నం1 చేరుకుంటారు.ఈ నెల 20న జరగనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభ (ప్రజా ఆశీర్వాద సభ) ఏర్పాట్లను పరిశీలించనున్నారు.

# చరిత్రను మార్చిన నాయకురాలు కొమిరెడ్డి జ్యోతక్క



**మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :** భారతదేశ రాజకీయాల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే అంశానికి సుదీర్ఘ చరిత్ర ఉందని పట్టణంలోని స్థానిక కళాశాలకు చెందిన పలువురు విద్యార్థినిలు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం లోక్సభలో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుపై జరుగుతున్న చర్చ ఈనాటిది కాదని 1998లో ఉమ్మడి రాష్ట్ర మెట్పల్లి శాసన సభ్యురాలిగా ఉన్న స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క ఆల్ ఇండియా ఉమెన్ లెజిస్లేటర్స్ ఫోరం స్థాపించి దేశవ్యాప్తంగా మహిళా రాజకీయ ప్రాతినిధ్యం కోసం బలమైన ఉద్యమానికి శ్రీకారం చుట్టారని, 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఆమె చేసిన సుదీర్ఘ పోరాటం దేశ రాజకీయాలను ప్రభావితం చేయడమే గాక ఈ ప్రాంతానికి ఎంతో వన్నె తేవడం తమకు గర్వంగా ఉందని అన్నారు. లోక్సభలో ఈరోజు మనం చూస్తున్నా 33 శాతం మహిళ రిజర్వేషన్ అమలు ఇలాంటి నాయకుల సుదీర్ఘ పోరాట ఫలితమేనని, దాదాపు 27 సంవత్సరాల తర్వాత ఈ కల నెరవేరడం జ్యోతక్క దూర దృష్టికి ఆమె ఉక్కు సంకల్పానికి నిదర్శనమని, ఆమె సిద్ధాంతాలు, వారి ఆలోచన విధానం మహిళలకు, యువతకు, భవిష్యత్ తరాలకు ఆదర్శనీయము, స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం వారి చిత్రపటానికి పాలభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థినులతో పాటు న్యాయవాదులు అబ్దుల్ హఫీజ్, సురభి అశోక్, ఎలుముల రాంబాబు, పొట్ట రాజేశ్వర్, స్థానిక పార్టీ నాయకులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ, టి పి సి సి ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి పల్లికొండ ప్రవీణ్, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోనే ప్రసాద్, నాయకులు దోనోజు వెంకటేష్, చిదుగు కృష్ణ ,టీపీసీసీ ఫిషరీస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంతి హరికుమార్, పి ఎస్ రెడ్డి, పాపేష్, తాండ్ర నరసయ్య, సురభి కిషన్, మైనారిటీ నాయకులు ఎండి బెగ్,కాజా ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై నిరసన



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం మండలం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం వెంటనే జూన్ 2 వరకు పి ఆర్ సి ని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను రెండు విడతల్లో చెల్లించాలని, మే 1 నుంచి హెల్త్ కార్డులు అమలు చేయాలని, సిపిఎస్ రద్దుచేసి 2003 డిఎస్సి ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానమును అమలు చేయాలని ఉపాధ్యాయుల సమస్యలు పట్ల వినతి పత్రాన్ని తహసీల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పి ఆర్ టి యు టి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి చిన్నయ్య, యుటిఎఫ్ ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి ఇమన్యుయల్, జిల్లా కార్యదర్శి ఈగ శ్రీధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ మహేష్, సిహెచ్ రాజేష్, తిరుపతి నాయక్, నరేందర్, త్రినాథ్, రాజశేఖర్, బిక్షపతి, రంజిత్, స్వామి, రాజ్ కుమార్, పవన్ కల్యాణ్, ప్రేమ్ కుమార్, వర్ష కొండ ప్రధాన ఉపాధ్యాయులు బి రాజేందర్, ప్రధానోపాధ్యాయులుఅచ్చ విజయ భాస్కర్, ఎస్ టి యు మండల ప్రెసిడెంట్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**మల్లాపూర్, ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ నిర్ణయానుసారం తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై శుక్రవారం మల్లాపూర్ మండల కేంద్రంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక తహసీల్దార్ కు మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగాజాక్టో జిల్లా బాధ్యులు తుంగూరి సురేష్, అంబటి భూమేశ్వర్, సంధి శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ.. పీఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి జూన్ 2 లోపు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య కార్డుల మంజూరు చేయాలని, కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని, 01/09/2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీంను అమలు చేయాలని, మిగిలిన దీర్ఘకాలికంగా ఉన్న (64) అంశాలలో పెండింగ్‌లో ఉన్న వాటిని సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో మల్లాపూర్ మండల బాధ్యులు ఇ. శ్రీనివాస్, నిరంజన్ గౌడ్, దేశరాజు రాజేష్,రాజా రత్నం, జరుపుల సుధాకర్,రాజేందర్,మోలుగురి నరేష్,బంధరుకంటి శ్రీనివాస్, నర్సింగరావు,లావుద్య రాజయ్య, రవి గౌడ్,హరీష్,ప్రతాప్ చారి,రెవెన్యూ, మండల పరిషద్ సిబ్బంది పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్



**మెట్‌పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** ఇటీవల మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఎన్నికైన ఏలేటి రాంరెడ్డి, కార్యవర్గాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. సమాజంలో అత్యంత గౌరవం అందుకునే బార్ అసోసియేషన్ సభ్యుల సంక్షేమం కోసం కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని సూచించారు.మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్,బార్ అసోసియేషన్ అభివృద్ధి కోసం ఏవైనా వినతి పత్రాలు ఇస్తే తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, కార్యవర్గ సభ్యులు కాజీపేట ప్రవంతి, ఆకుల మానస, మాలేపు సంధ్యారాణి, బిగుల్లా శంకర్, మగ్గిడి నర్సయ్య, నీరటి రమణ, తలారి రాజశేఖర్,ద్యావని సత్యనారాయణ, నత్తి రాజశేఖర్ ఉన్నారు.

# అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శుక్రవారం అమావాస్య సందర్భంగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో పేదలు, నిరాశ్రయులకు ఆహారం పంపిణీ చేస్తూ ట్రస్ట్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు.సేవే పరమో ధర్మం అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లా డుతూ.. సమాజంలోని అవస రమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసా గిస్తామని ఆయన తెలిపారు.ఉదయ్‌కుమార్,తోట అజయ్, పవన్,తరి రాజశేఖర్,హరీష్,బోడ దివాకర్,తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. మున్సిపల్ డంపింగ్ యార్డ్ ను కమిషనర్ స్పందనతో కలిసి చైర్మన్ లింబాద్రి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. తడి పొడి వ్యర్థాలను వేరుచేసి శాస్త్రీయంగా నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. అనంతరం తడి పొడి వ్యర్థాల వనరుల కేంద్రం డి.ఆర్.సి సెంటర్లను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, డి ఈ నాగేశ్వరరావు సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు మున్సిపల్ సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పెండింగ్ డిఏ, పీఆర్సీ విడుదల చేయాలని నిరసన

## -ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న డిఏ,పీఆర్సీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీ.ఇ.జే.ఏ.సి ఆధ్వర్యంలో మెట్‌పల్లిలో ప్రభుత్వ ఉద్యోగులు శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించి,ఆర్డీవో నరసింహ రావు కు వినతిపత్రం అందచేశారు.ఈసందర్భంగా టీ.జీ.ఓ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎలాల అంజిత్ రెడ్డి మాట్లాడుతూ..పెరుగుతున్న ధరల నేపథ్యంలో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. పెండింగ్ డిఏలను తక్షణమే విడుదల చేసి,పీఆర్సీ అమలు పై స్పష్టమైన ప్రకటన చేయాలని పేర్కొన్నారు.అలాగే ప్రభుఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.మెట్‌పల్లి పరిధిలోని పలువురు జేఏసి,ప్రభుత్వ ఉద్యోగులు శ్రీనివాస స్వామి, హరి ప్రసాద్,బండి సుధాకర్, నర్సింగరావు,రత్నాకర్, గంగప్రసాద్, కిషన్, రవీందర్, సత్యనారాయణ, రాజలింగం, మనోజ్,జగన్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పరిశుభ్రతే ఆరోగ్యానికి శ్రీరామరక్ష

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** గ్రామాల్లో పరిశుభ్రత పాటించడమే ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు, ఉప సర్పంచ్ పర్ల లక్ష్మీ శంకర్ పేర్కొన్నారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో ఎసఆరఎస్పీ కాలువ శుభ్రపరిచే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ దోమల నివారణకు కాలువల శుభ్రత ఎంతో అవసరమని చెప్పారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం ద్వారా ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేశామని వివరించారు. గ్రామంలో నిల్వ ఉన్న నీటిని తొలగించి, చెత్తాచెదారం లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అందరూ కలిసి స్వచ్ఛమైన గ్రామాన్ని నిర్మించుకుందామని వారు స్పష్టం చేశారు.

# 17 రోజులలో వ్యవసాయ సర్వీసుల 541 మంజూరు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: రాజన్న సిరిసిల్ల జిల్లాలో వ్యవసాయ సర్వీసులను 17 రోజుల్లో 541 సర్వీసులను మంజూరు చేయడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరిండెంట్ ఇంజనీరింగ్ వేణుమాధవ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు . సందర్భంగా సూపర్డెంట్ మాట్లాడుతూ జూన్ నాటికి పెండింగ్ లో ఉన్న అన్ని సర్వీసుల తో పాటు మంజూరుకు కావాల్సిన మెటీరియల్ అందుబాటులో ఉందన్నారు.రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరును యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేస్తున్నామన్నారు. శాఖ పనితీరుకు రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 1400 సర్వీసులు మాత్రమే మంజూరు కావడంతో , ప్రస్తుత వేగంగా గణనీయమైన పురోగతిని సూచిస్తుందని తెలిపారు.వ్యవసాయ సర్వీసుల మంజూరుకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, కండక్టర్లు ఉన్నాయన్నారు . జూన్ నెల నాటికి 1950 పెండింగ్లో ఉన్న అన్ని సర్వీసులను పూర్తిగా మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్న నేపథ్యంలో, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు .వినియోగదారుల భద్రత, శ్రేయస్సే ప్రధాన ప్రాధాన్యం అని, వినియోగదారులకు అండగా నిలుస్తూ మరింత మెరుగైన, పారదర్శక సేవలు అందించేందుకు శాఖ కట్టుబడి ఉందని సూపరిండెంట్ వేణు మాధవ్ స్పష్టం చేశారు

## వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగనున్నట్లు ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ ( ఆపరేషన్1) బి. అశోక్ తెలిపారు. గంభీరావుపేట సెక్షన్లో పరిధిలోని కొత్తపల్లి 33/11 కె.వి సబ్ స్టేషన్ కు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించే మహత్తర లక్ష్యంతో 3.0 కి.మీ. పొడవైన 33కేవీ ఇంటర్లింక్ లైన్ ను శుక్రవారం విజయవంతంగా చార్జ్ చేసినట్లు వెల్లడించారు.విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో చేపట్టిన ఇంటర్లీకింగ్ లైన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఆపరేషన్స్), సిరిసిల్ల టి. వేణు మాధవ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, అత్యంత విజయవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు. ఇంటర్లింక్ లైన్ ప్రారంభంతో కొత్తపల్లి, శ్రీగాధ, కోళ్ల మద్ది, రాజుపేట గ్రామాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఇప్పుడు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఏదైనా సాంకేతిక లోపం ఏర్పడినప్పుడు లేదా భారీ వర్షాలు, ఈదురుగాలులు, ఉరుములు మెరుపులు వంటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రధాన విద్యుత్ లైన్లలో అంతరాయాలు సంభవించినప్పుడు, ఈ ఇంటర్లింక్ లైన్ ద్వారా ప్రత్యామ్నాయ మార్గంలో నిరవధికంగా విద్యుత్ సరఫరా కొనసాగించడం సాధ్యమవుతుందని వివరించారు. దీని వలన గ్రామీణ ప్రాంత వినియోగదారులకు విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాలో నిరంతరత సాధించడం వలన ఆయా గ్రామాల రైతులకు వ్యవసాయ విద్యుత్ సకాలంలో అందుతుందని, గృహ వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సేవలు లభించడంతోపాటు, స్థానిక చిన్న పరిశ్రమలకు వ్యాపారాలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఉంటుందని వివరించారు. ఇంటర్లింక్ లైన్ ఏర్పాటు వలన విద్యుత్ వ్యవస్థలో రెండు మార్గాల సరఫరా అందుబాటులోకి వచ్చిందని, ఇది ఆధునిక విద్యుత్ పంపిణీ వ్యవస్థకు ఒక మైలురాయిగా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్ణీత సమయంలో, అత్యంత నేర్పుతో విజయవంతంగా పూర్తిచేసిన గంభీరావుపేట సెక్షన్ సిబ్బందిని, సంబంధిత ఇంజినీర్లను సీఈ అశోక్, ఎస్ఈ టి. వేణు మాధవ్ లు అభినందించారు. గ్రామీణ ప్రాంత వినియోగదారులకు అంతరాయాలు లేని నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ విభాగపు అత్యున్నత లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం శ్రమిస్తామని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సర్కిల్ పరిధిలోని ఇతర సబ్‌స్టేషన్లకు కూడా ఇలాంటి ఇంటర్లింక్ లైన్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఆపరేషన్స్) టి. వేణు మాధవ్, డివిజినల్ ఇంజినీర్ ఎన్. అంజయ్య, అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజినీర్లు ఆనంద్, పద్మ లతోపాటు సంబంధిత సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెస్ విలీనం వెనుక రాజకీయ కుట్ర సంస్థను కాపాడండి.

**ఎన్పీడీసీఎల్లో కలపడమేంటి?సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ధ్వజం**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్ ) పరిణామాలు ఇప్పుడు రాజకీయంగా పెను దుమారం రేపుతున్నాయి. సెస్ లైసెన్స్ ను రద్దు చేసి, సంస్థను టి జి ఎన్పీడీసీల్ (ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ)లో విలీనం చేయాలని ఆలోచనతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సెస్ చైర్మన్ చిక్కాల రామారావు నిప్పులు చెరిగారు. ప్రతిష్టాత్మక సహకార విద్యుత్ సరఫరా సంఘం మనుగడను ప్రశ్నార్థకం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం పై అయన మండిపడ్డారు . శుక్రవారం సెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ.. ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే 56 ఏళ్ల చరిత్ర కలిగిన సెస్ సంస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు.బిఆర్ఎస్ మద్దతు ఉన్న పాలకవర్గంపై కోపంతోనే సెస్ ఉనికిని దెబ్బతీసేందుకు ప్రభుత్వం జీవో నంబర్ 06, 07లను తీసుకువచ్చిందని మండిపడ్డారు. పాలకవర్గాన్ని గతంలోనే పలుమార్లు బెదిరించారని, ఇప్పుడు ఏకంగా సంస్థను ఎన్ పీడీసీల్ లో కలిపేందుకు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఖిఖిపాలకవర్గం మీకు నచ్చకపోతే, మేమంతా (డైరెక్టర్లందరం) మూకుమ్మడిగా రాజీనామా చేస్తాం. కానీ, ఎంతో మంది రైతులు, వినియోగదారుల ఆస్తి అయిన సెస్ సంస్థను యథావిధిగా కొనసాగించండిఖిఖి అని చిక్కాల రామారావు ప్రభుత్వానికి సవాల్ విసిరారు.సెస్ సంస్థ తన సాహసోపేతమైన నిర్ణయాలతో లాభాల బాటలో నడుస్తోందని, కానీ రూ. 30 వేల కోట్ల నష్టాల్లో ఉన్న టీజి ఎన్పీడీసీల్ లో దీనిని కలపడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. సెస్ ఆస్తులు రూ. 400 కోట్లు కాగా, దాదాపు 400 మందికి పైగా ఉద్యోగులు సంస్థపై ఆధారపడి ఉన్నారని గుర్తు చేశారు.సంస్థలో ఎక్కడా అవినీతి జరగలేదని స్పష్టం చేస్తూ.. బకాయిల వివరాలను వెల్లడించారు.ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు 537 కోట్లువినియోగదారుల నుండి రావాల్సినవి 200 కోట్లువిద్యుత్ కొనుగోలు కోసం చెల్లించాల్సినవి: రూ. 687 కోట్లని తెలిపారు.ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాన్ని అడ్డుకోవడానికి ఈ నెల 20 తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని చిక్కాల రామారావు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సెస్ వైస్ చైర్మన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా ఉంటుందని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు పేర్కొన్నారు.తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు రాజిరెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంలా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కంకణాల రమేష్, సిరిసిల్ల దేవయ్య,ర మేష్,కంక ణాల తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి,గడ్డమీది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త



## నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఆదేశించారు. నాణ్యమైన విత్తనాల విక్రయాలను ప్రోత్సహించేందుకు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో మండల స్థాయి డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు నాణ్యమైన మరియు శ్రేష్ఠమైన వరి విత్తనాలను ఉపయోగించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. అందుకుగాను డీలర్లు రైతులకు సరైన మార్గదర్శకత్వం అందిస్తూ, ప్రభుత్వం సూచించిన సర్టిఫైడ్ విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు.నకిలీ విత్తనాల విక్రయాలను పూర్తిగా నివారించాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని హెచ్చరించారు. రైతులకు అవసరమైన విత్తనాలు సమయానికి అందేలా చూడాలని, ధరలు ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి ఎండి సలావుద్దీన్, ఏఈఓ ప్రవీణ్ లతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

## మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చాలి

**గంభీరావుపేట, ప్రభాతవార్త**

:మేనిఫెస్టోలోని హామీలు నెరవేర్చాలని కోరుతూ టీజీఇ జాక్ పిలుపు మేరకు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. టిఆర్టిఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మేనిఫెస్టోలోని హామీలతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్, ఎంపీడీవో మారుతి రెడ్డి, రాజేందర్ లకు అందజేశారు. మ్యానుఫెస్టోలో ప్రకటించిన హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 51!! తోటి పిఆర్సి అమలు చేసి, సిపిఎస్ రద్దు, ఓపిఎస్ని అమలు జరిపి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించుటకు ఏర్పాట్లు చేయాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు పాల్గొన్నారు

## 10 హెచ్‌పీ లోపు మరమగ్గాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:**

సిరిసిల్లకరెంటు బిల్లుల భారంతో అప్పుల పాలవుతున్న చేనేత కార్మికులను ఆదుకునేందుకు 10 హెచ్‌పీ లోపు ఉన్న మరమగ్గాలకు 100 శాతం ఉచిత విద్యుత్ అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా పవర్ లూమ్ మ్యాక్స్ సంఘాల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం నేతలు చిమ్మని ప్రకాష్, భీమని రామచంద్రం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఈఆర్సీ చైర్మన్ తదితర ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించారు.

ఒక్కో కార్మికుడు 4 నుంచి 8 మగ్గాలపై ఆధారపడి బతుకుతున్నారని, ప్రస్తుతం ఇస్తున్న 50 శాతం విద్యుత్ సబ్సిడీ ఏమాత్రం సరిపోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన కరెంటు బిల్లులు, బడా వ్యాపారుల పోటీని తట్టుకోలేక చిన్న ఆసాములు తీవ్ర అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా నేతన్నల ఇళ్లలో చావు డప్పులు మోగకముందే ప్రభుత్వం స్పందించాలని, వ్యవసాయం తరహాలోనే చిన్న మ్యాక్స్ సంఘాలకు పూర్తి ఉచిత విద్యుత్‌ను ప్రకటించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ ల పి ఆర్ సి మరియు పెండింగ్ సమస్యలపై జాక్టో సంఘాల పిలుపుమేరకు ఉపాధ్యాయులు శుక్రవారం మధ్యాహ్నము నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. మండలములోని దాచారం పాఠశాల ఆవరణలో భోజన విరామ సమయంలో నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి, ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి,శ్రీను,దావీదు,శ్రీనివాస్,సంజీవ్,శ్రావణ్ పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు, ఉపాధ్యాయుల నిరసన

**-జేపీసీ పిలుపుతో లంచ్ అవర్‌లో ఆందోళన**

**-నాలుగు ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వానికి వినతి**



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల మండల కేంద్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటలకు లంచ్ అవర్ సమయంలో ఈ ఆందోళన నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేష్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రంలో ప్రధానంగా నాలుగు డిమాండ్లు ఉంచారు. జూన్ 2, 2026 నాటికి పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను రెండు విడతల్లో చెల్లించాలని కోరారు. 2003 తర్వాత నియామకమైన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మే 1, 2026 నుంచి హెల్త్ కార్డులు అందజేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరింత తీవ్రమైన ఆందోళనలు చేపడతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ కన్వీనర్ ముల్క శ్రీనివాస్, చైర్మన్ తరిగొప్పుల నరేష్, నాయకులు బూట్ల రాజామల్లయ్య, గాలేటి తిరుపతి రెడ్డి, వంగ సంపత్ కుమార్, తైదల అంజయ్య, కల్లెడ అశోక్, మల్లారపు రాజు, నాంపల్లి రాజేశం, మోహన, పద్మ, విమల, రజిత, అఫ్రోజ్ జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఇస్కాన్ పోటీల్లో సత్తా చాటిన అక్కాతమ్ముళ్లు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామానికి చెందిన అక్కా తమ్ముళ్లు సట్టా మోక్షిత, మోక్షజ్ఞ తేజ అంత ర్జాతీయ స్థాయిలో అరు దైన ప్రతిభను చాటారు. సట్టా రాజశేఖర్‌మానస దంపతుల సంతానమైన వీరి ద్దరూచదువుతో పాటు ఆధ్యాత్మికత, నైతిక విలువల్లోనూ తమకు సాటిలేరని నిరూపించుకున్నారు. ముంబైలోని ప్రతిష్టాత్మక అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో ఇటీవల పొలాసలో నిర్వహించిన ఖివాల్యూ ఎంపవర్మెంట్ కాంటెస్ట్‌ఖిలో మోక్షి త, మోక్షజ్ఞ తేజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అందరినీ ఆకట్టుకున్నారు. భగవద్గీతలోని సారాంశాన్ని, నైతిక విలువలను విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యంగా ఇస్కాన్ వ్యవస్థాపకులు ఏ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాద ఆశయాల మేరకు ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలో ఇస్కాన్ జుహు అధ్యక్షుడు బ్రఝురి దాస్ చేతుల మీదుగా వీరిద్దరూ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. చిన్న వయసులోనే భగవద్గీత వంటి మహోన్నత గ్రంథాలపై పట్టు సాధించి, ముంబై వంటి నగరాల నుంచి వచ్చిన ప్రతినిధుల ప్రశంసలు పొందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలను ఆధ్యాత్మిక పథంలో నడిపిస్తూ, అంతర్జాతీయ వేదికపై నిలిపిన రాజశేఖర్ దంపతులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం జిల్లాలోని ఇతర విద్యార్థులకు కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని స్థానిక ప్రముఖులు కొనియాడారు.

# ఎంపీ తేజస్వి సూర్యని భర్తరఫ్ చెయ్యాలి

**తెలంగాణ వాది, ఉద్యమకారుడు, కళాకారుడు ప్రదీప్ కుమార్**

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** రాజకీయాల మధ్యలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను అపహాస్యం చేసేలా వ్యాఖ్యలు చేసిన ఎంపీ తేజస్వీ సూర్య ను పదవి నుంచి తక్షణమే భర్తరఫ్ చెయ్యాలని జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామానికి చెందిన తెలంగాణవాది, ఉద్యమకారుడు, జానపద కలకారుడు అలుగునూరి ప్రదీప్ కుమార్ భారత ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమాజం, తెలంగాణా తల్లీ క్షోబించేలా ఒక ఎంపీ స్థాయిలో ఉన్న వ్యక్తి వ్యాఖ్యలు చేయడం విచారకరం అన్నారు. దేశ భవిష్యత్, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొరకు పాటుపడే ప్రజాప్రతినిధుల సభలో ఇలాంటి అజ్ఞని ఉండడం దురదృష్టకరం అన్నారు. 1200 మంది ఆత్మబలిదానాలు, నాలుగు కోట్ల తెలంగాణా సమాజం ఏకతాటిపైకి వచ్చి పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రాన్ని భారత్‌పాక్ విభజనతో పోల్చడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. స్వయం పాలనలో పదేళ్లు గడిచి, దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిన తెలంగాణా రాష్ట్రంపై ఇంకా అక్కసు వెళ్ళగక్కడం వెనుక అంతర్యం ఏంటని ప్రశ్నించారు. తేజస్వి సూర్య తక్షణమే తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని, ఉద్దేశ పూర్వకంగా వ్యాఖ్యలు చేసి, వక్రీకరించారని బుకయించడం సరి కాదన్నారు.



ఆయనను తక్షణమే ఎంపీ పదవి నుంచి భర్తరఫ్ చేయడంతో పాటుగా, విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసినందుకు గాను ఆయన్ని భవిష్యత్ లో ఏ పదవికి పోటీ చేయకుండా అనర్హత వెయ్యాలని భారత ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై గానీ, తెలంగాణ సమాజం పై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

# ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తే సహించం

**సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లేశం**



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, ఎమ్మెల్యేపై అర్థరహిత ఆరోపణలు చేసే వారిని సహించబోమని మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు కడారి మల్లేశం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ ముసుగులో ఉంటూ పార్టీకి నష్టం చేసే నాయకులు బయటకు వెళ్లిపోవడం శుభ సూచకమని పేర్కొన్నారు. పార్టీ ద్వారా ఎదిగిన వారే ఇప్పుడు అదే పార్టీని, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను విమర్శించడం విచిత్రమన్నారు. ఎమ్మెల్యే సత్యం కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతూ, కొత్త తరం నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. కొత్త నాయకత్వ ఎదుగుదలను ఓర్చుకోలేక కొందరు పార్టీ మారుతున్నారని విమర్శించారు. మా ఎమ్మెల్యే పై అర్థరహిత వ్యాఖ్యలు చేయడం ఆకాశం మీద ఉమ్మినట్టే అని తీవ్రంగా స్పందించారు. ఖాదీ బోర్డు అంశంలో తాము పోరాడి కేసులు ఎదుర్కొన్నామని, విమర్శలు చేస్తున్న వారు ఎప్పుడూ అలాంటి పోరాటాల్లో పాల్గొనలేదని అన్నారు. కొందరు చీకటి ఒప్పందాలతో పార్టీని దెబ్బతీయాలని ప్రయత్నించారని అలాంటి చర్యలు ఇక సాగవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ, వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, మాజీ వైస్ ఎంపీపీ ప్రసాద్, నాయకులు అజయ్, చిలువేరి ప్రసాద్, బండి లక్ష్మీరాజం, మంద శ్రీను తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**-టీజీఈజెఏసి జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** టిజిఈజెఏసి రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు ఈ రోజు టిజిఈజెఏసి జగిత్యాల జిల్లా పక్షాన జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవిబాబు ఆధ్వర్యంలో ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, క్లాస్ ఫోర్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు పాల్గొని జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ సమస్యలన్ని పరిష్కరించాలని కోరారు. అనంతరం టిజిఈజెఏసి జగిత్యాల పక్షాన అదనపు కలెక్టర్ బిఎస్.లత ద్వారా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

## ఎంప్లాయిస్ జేఏసీ పోరుబాట

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతో ఎంప్లాయిస్ జేఏసీ పోరుబాట పట్టిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం అసోసియేషన్ కా ర్యాలయంలో వారు విలేకరుల తో మాట్లాడారు. కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కిమును రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కిమును అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారుల, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉద్యోగుల ధీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం భోజన విరామం సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టామని, అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లతకు టీ ఈ జేఏ సీ జిల్లా చైర్మన్ ఎం. నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి గౌరి శెట్టి విశ్వ నాతం, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, పి. అశోక్ రావు, ఉపాధ్యక్షులు ఎం. డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. సత్యనారాయణ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివనందం, మెట్ పల్లి అధ్యక్షులు కే. మురళి, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్,, సయ్యద్ యూసుఫ్, ఎక్బల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మాతృమూర్తి మృతి

**-పరామర్శించిన ఎమ్మెల్యే**



**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామ మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ మాతృమూర్తి రాజవ్వ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. శుక్రవారం అంతర్గం గ్రామంలోని నారాయణ నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే, రాజవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బోనగిరి నారాయణ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

# భూ సంబంధిత అంశాలపై ఫీల్డ్ ఎంక్వైరీ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :** జగిత్యాల జిల్లా రూరల్ మండలం లోని పోరండ్ల గ్రామ పరిధిలోని నేషనల్ హైవే-63 (ఎన్ హెచ్63) వద్ద భూ సంబంధిత అంశాలపై ఫీల్డ్ ఎంక్వైరీ నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బి. ఎస్ లత మాట్లాడుతూప్రత్యక్షంగా స్థలాన్ని సందర్శించి, సంబంధిత భూసమస్యలు, సరిహద్దులు మరియు రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. స్థానిక రైతులు మరియు భూ యజమానుల నుండి అభిప్రాయాలు, ఫిర్యాదులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భూ రికార్డుల సరిదిద్దడం, అవసరమైన ధృవపత్రాల జారీ, మరియు చట్టబద్ధమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు.



# గిరిజన వసతి గృహ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు
## బాలికలకు ఏ ఇబ్బంది రావద్దు
## అన్ని సౌకర్యాలు కల్పించాలి
## కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త)

గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులనుఆదేశించారు. బాలికలకు వసతులు సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. శుక్రవారం కరీంనగర్ లోని రామ్ నగర్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతిగృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాన్ని పర్యవేక్షించారు. వంటగది టాయిలెట్స్ విద్యార్థుల ఉండే వసతి గదులను పరిశీలించారు. బాలికలతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

గిరిజన సంక్షేమ శాఖ అధికారులతోను మాట్లాడారు. బాలికల సంఖ్య..

వసతుల కల్పన సౌకర్యాలు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. భోజనము వసతులు ఎలా ఉన్నాయని బాలికలను తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. దోమల బెడద లేకుండా చూడాలన్నారు. నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని వసతుల కల్పనలో ఏ మాత్రం అజాగ్రత్తగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ సంగీత అర్బన్ తహసీల్దార్ నరేందర్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

**ఇండ్ల నిర్మాణం పనులు పూర్తయ్యేలా చూడండి:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు సత్వరమే పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ నగర పరిధిలోని నాలుగో డివిజన్ గోపాల్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని సూచించారు. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ గృహ నిర్మాణ శాఖ అధికారులు పనులు త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు చెల్లించాలని ఆదేశించారు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టేలా చూడాలని డిజైన్ లోను ఎలాంటి మార్పు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాస్ స్థానిక కార్పొరేటర్ భూపతి రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**సఖి కేంద్రం సందర్శన:**

కరీంనగర్ సప్తగిరి కాలనీలో ఉన్న సఖి కేంద్రాన్ని శుక్రవారం రాత్రి కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం నిర్వహణ సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్రం నిర్వాహకులు బాధితులకు అత్యుత్తమ సేవలందించాలని ఆదేశించారు. బాధితులకు తగిన కౌన్సిలింగ్ ఇస్తూ భరోసా కల్పించాలని సూచించారు. భరోసా కోసం వచ్చే బాధితులకు అనంత అండగా నిలవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సఖి కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సఖి కేంద్రం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..
## నిర్లక్ష్యం వద్దు:రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

కరీంనగర్ క్రైమ్, (ప్రభాతవార్త):

తెలంగాణ పోలీసు శాఖ నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి పాల్గొన్నారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని అన్ష కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత కమిటీల ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఇటీవల సంగారెడ్డిలో రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా, ఆ కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకున్న ఘటన తనను ఎంతో కలిచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరి నిర్లక్ష్యం నిండు సంసారాన్ని ఎలా రోడ్డున పడేస్తుందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ అని అన్నారు. వాహనదారులు కేవలం డ్రైవింగ్‌పైనే కాకుండా, చుట్టుపక్కల పరిస్థితులను గమనిస్తూ వాహనం నడపాలని అలాగే నిరంతరం "3 సెకండ్స్ బ్రేక్ రూల్" పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల్లో తమ వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులు పంచుకున్న అనుభవాలు సభికులను కంటతడి పెట్టించాయి. వారి మాటలు వాహనదారులకు ఒక ఖిచెంపపెట్టుఖి లా ఉండాలని, రోడ్డుపై వెళ్లేటప్పుడు బాధ్యతగా ఉండాలని డీజీపీ స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు పోలీసు శాఖ తరుపున నగదు అందజేశారు. అలాగే రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన "లెటర్ టూ ఎ ఫాదర్ " వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు జ్ఞాపికలు డీజీపీ చేతులమీదుగా అందజేశారు. కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా గ్రామ, వార్డు స్థాయిల్లో రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు రక్షణగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ లో సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి

కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త)

:డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ భారత దేశంలో విశిష్టమైన పాత్ర పోషించారని,వారు చేసిన సేవలు చరిత్ర పుటల్లో నిలిచిపోతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ లోఅల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ రాష్ట్రపతిగా, భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతిగా అనేక సేవలు అందించారన్నారు. వారి పరిజ్ఞానంతో ప్రజలకు అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజల శ్రేయస్సు కోరిన గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు. వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయ వృత్తిని నమ్ముకొని విద్యార్థులకు ఎన్నో విధాలుగా సేవలను అందించి ఉత్తమమైన స్థానాలలో స్థిరపరచి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. సర్వేపల్లి రూపొందించిన పథకాలకు భారతదేశ ప్రభుత్వం అత్యున్నత పురస్కారమైన భారతరత్నతో సత్కరించి,వారి జన్మదిన ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని చెప్పారు. వివిధ కళాశాలల్లో ప్రొఫెసర్ గా పనిచేసి విద్యా, జీవితం ప్రాముఖ్యతను తన మాటల ద్వారా తెలిపి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో విజయవంతులైనారని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...



# కరీంనగర్ వార్త

## ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం వద్దు
## కలెక్టర్ చిత్ర మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్,(ప్రభాతవార్త):

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల స్థితిపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం కలెక్టర్ చిత్రమిశ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే.. ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపాలిటీ, రెవెన్యూ, సంక్షేమ శాఖ, నీటిపారుదల శాఖ, విద్యుత్, వెటర్నరీ, పంచాయతీ తదితర శాఖల వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలను తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులపై నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. సెక్షన్ల వారీగా దరఖాస్తులను విభజించి పరిష్కరించాలని పేర్కొన్నారు. తరచుగా ఫిర్యాదులు వచ్చే సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అవసరమైతే క్షేత్రస్థాయి తనిఖీ చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్లో అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జెడ్పి సీఈఓ శ్రీనివాస్, విద్యుత్, నీటిపారుదల శాఖ, మున్సిపల్, విద్యుత్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు




## తెలంగాణ ఏర్పాటు పై బీజేపీ విషం ..

**ఎంపీ తేజస్వి సూర్య బేషరతు గా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**బోయిని వంశీకృ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు**

చిగురుమామిడి, (ప్రభాత వార్త) :

తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్,పాకిస్తాన్ విభజన తో పోల్చడం అత్యంత మూర్ఖత్వమ ని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోయిని వంశీ కృష్ణ అన్నారు. వారు మాట్లాడుతూ బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని, అమర వీరుల త్యాగాల ను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని వంశీకృష్ణ మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుంది. తెలంగాణ రాష్ట్రం ఆనేది ఎవరి దయా దాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని, దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం వల్ల, వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని తెలుసుకోవాలన్నారు. మా చరిత్ర మూలాలను అవమానిస్తే చూస్తూ ఊరుకోమని, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆకలినైనా ఓర్చుకుంటారు కానీ , అవమానాన్ని మాత్రం భరించలేరు అనే విషయం మీరు తెలుసుకొని వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. సోనియా గాంధీ నాయకత్వం లో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు. అప్పుడు రాజ్యసభ లో ఆమోదించారు. బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదు. ఇంత కాలం మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు అని బీజేపీ నేతలు తెలుసుకుంటే మంచిది అని బోయిని వంశీ కృష్ణ అన్నారు.

## న్యాయ సలహా తీసుకుంటాం
## డిజిపి శివధర్ రెడ్డి

కరీంనగర్ క్రైమ్, (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవడం సాధ్యం కాదని డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కు వచ్చిన డీజీపీని బిజెపి ఎంపీ వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. దీనిపై డిజిపి మాట్లాడుతూ చట్టసభల్లో చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవడం సాధ్యం కాదని తెలిపారు. దీనిపై వచ్చిన ఫిర్యాదులపై న్యాయ సలహా తీసుకుంటామని అన్నారు.

## డిజిపి తో బహుమతి స్వీకరించిన విద్యార్థి....

**వీణవంక, ప్రభాత వార్త:**

రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారి ప్రజా పాలన ..ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత పై జరుగుతున్న కార్యక్రమానికి విజయ వంతం



చేయడానికి కరీంనగర్ జిల్లా కు విచ్చేసిన రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా పోలీసు లు శుక్రవారం విద్యార్థులకు రోడ్డు భద్రత..నియమాలపై డివిజన్ స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించగా ,మండలము లోని చల్లూరు ఆల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియము స్కూల్ లో పదవ తరగతి విద్యార్థి ఎ.వర్షిత రెండవ స్థానం కైవసం చేసుకోగా,ప్రతిభ కనబరిచిన వర్షితకు డిజిపి,సి పి గౌస్ ఆలం చేతుల మీదుగా బహుమతి అందజేశారు.

## ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

టిజిఇజెఎసి రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల ఆధ్వర్యంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై టిజిఇజెఎసి నిర్ణయించిన కార్యాచరణలో భాగంగా, శుక్రవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కార్యాలయంలో నిరసన తెలియజేసి వినతి పత్రంను ఎమ్మార్వో ఆఫీస్ జమ్మికుంటలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల, ఉద్యోగ సంఘాల నాయకులు డిటియఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రవీందర్, పి.ఆర్.టి.యు.టి.యస్ జమ్మికుంట అధ్యక్షులు పంజాల కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు రాజేంద్రకుమార్ టి.పి.టి.యఫ్ జమ్మికుంట మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కొండపాక తిరుపతి, మర్రి అవినాష్, యస్.టి.యు.టి.యస్. జమ్మికుంట మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మేడుదుల నాగరాజు, ఎండి రజాక్ పాషా, డిటియఫ్ మండల అధ్యక్షులు వేణు మాధవ్ సంపత్, ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిమల్ల బలరాం టి.ఆర్.టి.యఫ్ మండల అధ్యక్షులు గోనె కుమారస్వామి, ఇతర నాయకులు పురుషోత్తమ మూర్తి ,రాజిరెడ్డి ,రఘు, కుర్ర సమ్మయ్య, లోకిని తిరుపతి, వంశీ కృష్ణ,బి.రాజు ,తిరుపతి, డింగరి రవి కిరణ్, కుమారి, అరుణ, ఇతర ఉపాధ్యాయ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అజిత్ గోల్డ్ మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన..

**ఇల్లందకుంట, ప్రభాతవార్త :**

మండలం సీతంపేట గ్రామంలో అజిత్ గోల్డ్ మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం సీతంపేట గ్రామానికీ చెందిన వడ్లూరి వెంకటేశ్వర్లు సాగు చేసిన అజిత్ గోల్డ్ అనే రకం పై రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కంపెనీ ఏ ఆర్ ఎం సురేష్ హాజరై రైతులతో మాట్లాడారు.అజిత్ గోల్డ్ అనే మొక్కజొన్న రకం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుందని, సన్నని బెండు కలిగి, నారింజ రంగు గింజలను కలిగి, అన్ని రకాల తెగుళ్లను తట్టుకుంటుందని,అధిక దిగుబడిని ఇస్తుందని, కాండం దృఢంగా, బలమైన వేరు వ్యవస్థను కలిగి ఉంటుందని, వివరించారు.ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి రైతులు, అదేవిధంగా డీలర్లు చిదురాల భాస్కర్, దోమ కుంట్ల రమేష్, మాసాడి గోపాలరావు మరియు కంపెనీ డీ ఎం పైసా రాజేష్, సంతోష్ పాల్గొన్నారు.



## అంగన్వాడీ వర్కర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ..

### గ్రామీణ సేవల్లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :**

జమ్మికుంట పట్టణ, మండల పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందంలు అంగన్వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ సేవల్లో డిజిటల్ మార్పుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లకు ఆధునిక సాంకేతిక సదుపాయాలు కల్పించడం ద్వారా వారి



సేవలను మరింత వేగవంతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వారు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే ముందువరుస సైనికులుగా అంగన్వాడీ వర్కర్ల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ, చిన్నారుల పోషణ, బాలల సమగ్ర అభివృద్ధి వంటి ముఖ్య అంశాల్లో అంగన్వాడీ సిబ్బంది పోషిస్తున్న పాత్ర అమూల్యమని అన్నారు. సమయపాలనతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా సేవలను మరింత సమర్థవంతంగా అందించవచ్చని తెలిపారు. ఈ మొబైల్ ఫోన్ల ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే సేవలకు సంబంధించిన వివరాలను వెంటనే నమోదు చేయడం, ప్రభుత్వానికి ఆన్లైన్ ద్వారా నివేదికలు పంపించడం, లబ్ధిదారులతో నేరుగా సంప్రదింపులు కొనసాగించడం, అత్యవసర సమాచారాన్ని వేగంగా పంచుకోవడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. దీంతో సేవల్లో పారదర్శకత పెరిగి, నాణ్యత మరింత మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం డిజిటల్ విధానాలకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించేందుకు కృషి చేస్తోందని, ఈ మొబైల్ ఫోన్ల పంపిణీ ఆ దిశలో ఒక కీలక అడుగని తెలిపారు. భవిష్యత్తులో అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసే దిశగా మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ వర్కర్లు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. డిజిటల్ సౌకర్యాల ద్వారా ప్రభుత్వ పథకాలు సకాలంలో లబ్ధిదారులకు చేరవేయడంలో ఇది ఎంతో దోహదం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, సూపర్వైజర్లు, ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ వర్కర్లు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల,లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం..

**కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో సాన్విక దేశ్మి 993 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందింది. ఉప్పల సాయిచరణ్ 956 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో గుండపు తేజస్విని 455 మార్కులు, అనుముల కార్తీక్ 441 మార్కులు, అలబోయిన అక్షి త 439 మార్కులు, ఆకుల సాహిత్య 403 మార్కులు సాధించారు. బైపిసి ప్రథమ సంవత్సరంలో మొగ్దుంపురం రమ్యశ్రీ 423 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, పట్టుదలను ప్రశంసించారు. తల్లిదండ్రుల సహకారం కూడా విద్యార్థుల విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.సన్మాన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల కమలాపూర్ లో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రిన్సిపాల్ విద్యార్థులను ప్రోత్స హించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపుతూ విజయ వంతంగా ముగిసింది. విద్యార్థుల విజయం కళాశాలకు



# హుజూరాబాద్ వార్త



## మరో మైలురాయిని సాధించన మిలీనియం స్కూల్స్.....

### జాతీయ స్థాయి "శిక్ష" అవార్డు అందుకున్న జమ్మికుంట మిలీనియం స్కూల్స్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

ప్రసిద్ధ విద్యా సంస్థ లీడ్ నిర్వహించిన శిక్ష అవార్డ్స్ లో భాగంగా, సంస్థ రూపొందించిన కరికులం ఆధారంగా దేశంలోని అనేక పాఠశాలలను సమీక్షి ంచి, ఆ కరికులాన్ని అత్యుత్తమంగా అమలు చేసిన స్కూళ్లను ఎంపిక చేసి ఈ అవార్డులను అందజేస్తారు.ఈ క్రమంలో జమ్మికుంట పట్టణంలోని మిలీనియం స్కూల్ జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి




ఈ "శిక్ష" అవార్డును సొంతం చేసుకుంది.ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమం నోవోటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో మిలీనియం స్కూల్ చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఈ విజయానికి ప్రధాన కారణం స్కూల్స్ ప్రిన్సిపాల్స్, టీచర్లు, సిబ్బంది విద్యార్థుల కృషి అని తెలిపారు. ప్రతి ఒక్కరి అంకితభావం, క్రమశిక్షణ, నాణ్యమైన బోధన విధానాల వల్లే ఈ గౌరవం సాధ్యమైందని అన్నారు.అదేవిధంగా,"మా మిలీనియం స్కూల్ ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా అప్డేటెడ్ వెర్షన్‌లో ముందుకు సాగుతూ, ఆధునిక విద్యా విధానాలను అమలు చేస్తోందనీ తెలిపారు. విద్యార్థులకు ఉత్తమమైన నేర్చుకునే వాతావరణాన్ని అందించడం మా లక్ష ్యం అని ఆయన అన్నారు. మిలీనియం స్కూల్ ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ, ఆధునిక బోధన విధానాలను అనుసరిస్తూ ముందుకు సాగుతోందన్నారు.ఈ అవార్డు, స్కూల్ నాణ్యతకు బోధనలో ఉన్న ప్రతిభకు మరో గుర్తింపుగా నిలిచిందన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో విజయాలను సాధిస్తూ, విద్యా రంగంలో మిలీనియం స్కూల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్స్ వరుణ్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న పీఆర్సీ వెంటనే అమలు చేయాలి..

**ఇల్లందుకుంట, ప్రభతవార్త :**

ప్రభుత్వం అమలు చేయవలసిన పీఆర్సీ, డి.ఏ. ల అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని నిరసిస్తూ ఇల్లందుకుంట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో పీఆర్సీ అమలు చేస్తామని ఇప్పటివరకు అమలు చేయకుండా తాత్సారం చేస్తుందని, తక్షణమే పెండింగ్‌లో ఉన్న డి.ఏలను విడుదల చేసి పీఆర్సీ అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



# పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దుపై వెనక్కి తగ్గేదే లేదు

## వినతిపత్రాలు అందజేసి నిరసన తెలిపిన ఉద్యోగుల జేపీసీ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా టీజీఈ జేఏసీ పెద్దపల్లిలో నిరసన కార్యక్రమం చేపట్టింది. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న నాయకులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకమైన వారికి వెంటనే ఓపీఎస్ అమలు చేయాలని కోరారు. అలాగే 61 ఏళ్లు నిండిన వీఆరఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. త్వరలో జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కానున్నందున, ఉపాధ్యాయులు



మరియు ఉద్యోగులకు సాధారణ బదిలీలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ పెద్దలు తమ సమస్యలపై స్పందించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామరపెల్లి జయపాల్ రెడ్డి, బోజనపల్లి వెంకటేశ్వర్లు, ముద్దుసాని సతీష్, శశిధర్, ఐలయ్య, గంగా రెడ్డి, దశరథ రెడ్డి, బాలసంకుల అనిల్ ప్రసాద్, రాజేందర్ తో పాటు పెద్ద సంఖ్యలో జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం లక్ష్యంగా అభివృద్ధి

## -మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఊర పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ తెలిపారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో ఈ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలిసి చెరువు కట్టను పరిశీలించారు. అభివృద్ధి పనుల రూపకల్పన, అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. చెరువును సుందరీకరించి ప్రజలకు విశ్రాంతి, వినోదానికి



అనువుగా తీర్చిదిద్దడం లక్ష్యమని చైర్మన్ తెలిపారు. మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసిన తరువాత ఈ ప్రదేశం పట్టణ ప్రజలకు ఆకర్షణీయ కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని ఎంపీడీవో

కాల్వశ్రీరాంపూర్-ప్రభాతవార్త:



మండల ఎంపీడీవో రామ్మోహన చారి ప్రోటోకాల్ పాటించలేదని కార్యాలయం శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు బైఠాయించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గురువారం మండల కేంద్రంలో జరిగిన ప్రజాపాలన ప్రగతి పాలన మండల సభలో మాజీ ఎంపీపీని స్టేజ్ పైకి పిలవడంపై ఎంపీడీవో రామ్మోహన చారి అభ్యంతరం వ్యక్తం చేయడంపై టిఆర్ఎస్ నాయకులు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ బైఠాయించారు. మాజీ ఎంపీపీని ఎలా పిలిచారు ఫోటో కాల్ ప్రకారం అందర్నీ పిలవాలని. అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి సర్పంచులు బుసి సదాశివరెడ్డి నాగరాజు నిదానపురం దేవయ్య నూనెటి కుమార్ నర్సింగ్ రాజకుమార్ నాగరాజు చందు నాగభూషణం మల్లయ్య శ్రీకాంత్ ఉన్నారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారానికి వినతిపత్రం

## -టిజీఈజేఏసీ పిలుపుతో

## రామగుండంలో ఉద్యోగుల నిరసన

గోదావరిఖని ,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ టిజీఈజేఏసీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉద్యోగుల తరఫున రామగుండం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై అధికారులు తక్షణ స్పందన



చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ రావు, సీనియర్ సహాయకురాలు వాణి, గిర్దావర్ సంపత్, మండల సర్వేయర్ సురేష్, కృష్ణ, జూనియర్ సహాయకుడు శ్రీనివాస్, ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షుడు గోపీకృష్ణ, పెద్దపల్లి జిల్లా జీపీఓల కోశాధికారి మహేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సంకీర్తన, ఈసీ సభ్యులు సురేష్, రవీందర్, వనిత, అలాగే సిబ్బంది రాజేశ్వరి, రాములు, రజిత తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

# ఎఫ్ఎల్ఎన్ చాంపియన్ అవార్డులు అందజేసిన జిల్లా కలెక్టర్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం లో ఎఫ్ఎల్ఎన్ చాంపియన్ స్కూల్స్ అవార్డులనుశుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్ చాంపియన్ స్కూల్ లకు అవార్డులు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు మండల ఎంఈఓ వై రమేష్ పేర్కొన్నారు ఓదెల మండలంలో జడ్.పి.హెచ్.ఎస్ ఓదెల కాంప్లెక్స్ హెచ్ఎం వి పద్మ , జడ్.పి.హెచ్.ఎస్ పొత్కపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం బి సాంబయ్య కలెక్టర్




చేతుల మీదుగా అప్రిసియేషన్ సర్టిఫికెట్లు అలాగే జడ్పిహెచ్ఎస్ ఓదెల కాంప్లెక్స్ నుండి ఎంపియుపిఎస్ నాంసాన్పల్లి హెచ్ఎం భీమయ్య, ఎంపీ యు పి ఎస్ గోపారపల్లి హెచ్ఎం రవీందర్ మరియు ఎంపీపీ ఎస్ చిన్న కొమురహెచ్ఎం రమేష్ ,ఎఫ్ ఎల్ ఎన్ చాంపియన్ స్కూల్ సర్టిఫికెట్లు కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని ఎంఈఓ వై రమేష్ తెలిపారు

# పెద్దపల్లి వార్త

# ప్రమాద బాధితులకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక భాద్యత

## -పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ప్రమాద బాధితులకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎన్టీపీసీ ధన్వంతరి ఆసుపత్రి ఆవరణలో రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ ఉదయ్ కిరణ్ నేతృత్వంలో ఎన్టీపీసీ యాజమాన్యంతో కలిసి అంబులెన్స్ డ్రైవర్లు, వాలంటీర్లకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో డీసీపీ బి.రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రమాదం జరిగిన మొదటి గంటలో సరైన స్పందన ఉంటే ప్రాణనష్టాన్ని నివారించవచ్చని చెప్పారు. బాధితులకు ప్రాథమిక చికిత్స అందించడం, సురక్షితంగా తరలించడం వంటి అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. రక్తస్రావం అరికట్టడం, శ్వాసక్రియను గమనించడం వంటి కీలక పద్ధతులను వివరించారు. గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, రామగుండం సీఐ టి. ప్రవీణ్ కుమార్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో వంద మందికి పైగా డ్రైవర్లు, స్వయంసేవకులు అవగాహన పొందారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతో పాటు ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని డీసీపీ పిలుపునిచ్చారు.

# పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

జూలపల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్, పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో భాగంగా తహసీల్దార్ / ఆర్డీవో కు వినతిపత్రం అందించడం జరిగిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహసీల్దార్ ఎస్. గిరి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి , సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెవేని జగన్ తపస్ బాధ్యులు శంభోజి రాజేష్, సంతోష్, ప్రవీణ్, రెవెన్యూ సిబ్బంది, నాయకులు చంద్రమోళి, ఎం శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది జూలపల్లి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కు వినతిపత్రం

రామడుగు,ప్రభాతవార్త :



ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకై టిజిఈజెఏసి ప్రకటించిన కార్యాచరణలో భాగంగా రామడుగు తహసీల్దార్ కి ఉద్యోగులు భోజన విరామ సమయంలో వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి సరికాదన్నారు. ప్రభుత్వ జాప్యం కారణంగా రిటైర్డ్ ఉద్యోగులు,సర్వీస్ లో ఉన్న ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ఇప్పటికైనా మానవతా దృక్పథంతో పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామడుగు గిర్దావర్ కొత్తకొండ రాజ్ కుమార్,జిపివో సంఘం నాయకుడు కందుకూరి బాపుదేవ్, నలువాల సాయికిషోర్, మండల అధ్యక్షులు కుర్ర బాబా, శ్రీనివాస్, జీవన్, మహేష్, అవినాష్, శరత్, రాజమల్లయ్య, ఉపాధ్యాయ సంఘాల నాయకుడు విజయేందర్ రెడ్డి, ఆంజనేయులు, వెంకటేశ్వర్, హరిప్రియ, రవీందర్, ఐలయ్య, ప్రేమ్ చందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ లో స్టేట్ 2 ర్యాంక్ సాధించిన విద్యార్థికి సన్మానం

మల్యాల/ ప్రభాతవార్త



ఇటీవల వెలుబడిన ఇంటర్మీడియట్ ఫలితాల లోబైపిసి లో 437/440 అత్యధిక మార్కులు పొంది స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన మలయాళం మండలం పోతారం గ్రామం కు చెందిన వంగల సంజన అనే విద్యార్థిని శుక్రవారం పోతారం మాజీ ఎంపిటిసి కొల్పూరి గంగాధర్ సన్మానించారు, కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆరే రాజన్న, మాజీ సింగిల్ డైరెక్టర్ పారేపల్లి ప్రతాప్ రెడ్డి, మహేశ్వర్ ,వీరస్వామి, కాసారపు రవి గౌడ్ ,కంబాల గంగాధర్, వంగలి సుదర్శన్, వంగలి వేణు పాల్గొన్నారు

## మానవతా సేవలో ముందున్న మస్జిద్ కమిటీ

**తహసిల్దార్ బషీరుద్దీన్.. అలంగీర్**

**మస్జిద్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సుల్తానాబాద్ పట్టణంలో అలంగీర్ మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని స్థానిక తహసీల్దార్ బషీరుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మస్జిద్ కమిటీ చేపట్టిన ఈ కార్యక్రమం మానవతా సేవకు నిదర్శనమని అన్నారు. మండుతున్న ఎండల్లో పాదచారులు, ప్రయాణికులు, కార్మికులకు ఉచితంగా చల్లటి తాగునీరు అందించడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మస్జిద్ అధ్యక్షులు ఏ.క్యూ. నదీం, ఇమామ్ నసార్ అలీ, మహఫుజ్ ఆలం మాట్లాడుతూ, సమాజానికి సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. అబ్దుల్ హకీం ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా భావాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కలీం, రఫీక్, మసూద్, జావిద్, ఆసిఫ్ తదితరులు, మస్జిద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## మంచరామి గ్రామానికి గర్వకారణం లక్ష్మి చరిత

**సర్పంచ్ ఉప్పు లక్ష్మి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మంచరామి గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలు పత్తెం లక్ష్మీ చరిత ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. తాజాగా విడుదలైన ఫలితాల్లో ఆమె 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి విద్యార్థిని లక్ష్మి చరితను ప్రత్యేకంగా సన్మానించారు. పూలమాలలతో ఘనంగా అభినందించి, బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామం నుండి ఇలాంటి ప్రతిభావంతులు వెలుగులోకి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. లక్ష్మి చరిత సాధించిన ఈ విజయంతో గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆమెను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆకాంక్షించారు.

## జగిత్యాల జైత్రయాత్రకు సర్వం సిద్ధం

**లక్ష్మీపూర్ సన్నాహక సభలో**

**దిశానిర్దేశం చేసిన నేతలు**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో భారత రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు కార్యకర్తలందరూ సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు,ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు,మండల స్థాయి నేతలు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి

కల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

ఈనెల 20 తేదీన జగిత్యాలలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, మండల మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి పిలుపుని చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయా గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వారుకోరారుఈకార్యక్రమంలో వివిధ గ్రామాల బి ఆర్ఎస్ పార్టీ సర్పంచులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## చొప్పదండి వార్త




## బాల్య వివాహాల నిరోధక చట్టం పై అవగాహన

మల్యాల/ప్రభాతవార్త




మల్యాల మండలం ముత్యంపేట, మద్దుట్ల, గుడి పేట గ్రామాలలో శుక్రవారం బాల్యవివాహాల నిరోధక చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించారు, ఈ సందర్భంగా విలేజ్ ప్రొటెక్షన్ కమిటీలను నియమిస్తూ, బాల బాలికల రక్షణకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100 కు సమాచారం అందించాలన్నారు, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ లైన్ అధికారి రజిత, ముత్యంపేట సర్పంచ్ ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ ముత్యం రెడ్డి, సూపర్వైజర్ పవిత్ర, అంగన్వాడి టీచర్ శోభ రాణి, గంగ, శారద, పద్మ మమత,మద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి, కార్యదర్శి అజేందర్, గుడి పేట సర్పంచ్ ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి, కమిటీ సభ్యులు శ్రీ కన్య, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వార్డు మెంబర్ అజయ్ సాతి, లక్ష్మీనారాయణ ,నరేష్, సాత్విక ,ప్రమీల, రూప ,స్రవంతి, సరిత ,లలిత, లక్ష్మి, గీత, అమ్మాయి, విజయ, భూదవ్వ పాల్గొన్నారు.

## మల్యాల లో డిమాండ్ల సాధనకై ఉద్యోగుల నిరసన



మల్యాల /ప్రభాతవార్త

తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులు గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు పెన్షనర్లు సిపిఎస్ ఉద్యోగులు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం మల్యాల మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భంగా51 శాతం ఫిట్మెంట్తో పిఆర్సి ప్రకటించాలని, ఉద్యోగుల హెల్త్ స్కీం తక్షణమే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను ఒకేసారి విడుదల చేసి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని తదితర డిమాండ్ల సాధన కోసం నిరసన చేపట్టారు, అనంతరం ఎమ్మార్వో కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు, కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ మల్యాల యూనిట్ అధ్యక్షులు బోయినపల్లి సుభాష్ రావు ప్రధాన కార్యదర్శి గాలిపల్లి అంజయ్య, కోశాధికారి సంత నరసింహారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులులక్ష్మారెడ్డి, కమల ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లయ్య, జాయింట్ సెక్రెటరీ వలి మహ్మద్, ప్రచార కార్యదర్శి మంగీలాల్,ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఉమాపతి, ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు,

## చొప్పదండి వ్యవసాయ అధికారిగా మమత

చొప్పదండి,ప్రభాతవార్త:

మండలంలో వ్యవసాయ అధికారిగా పని చేసిన వంశీ కృష్ణ బదిలీపై వెళ్ళడంతో కరీంనగర్ రైతు శిక్షణ కేంద్రంలో పని చేస్తున్న మమత చొప్పదండి వ్యవసాయ అధికారిగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నుండి అందే పథకాలు వారికి అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

# చుట్టపు పర్యటనలు మానుకోకపోతే తగిన గుణపాఠం

**- ఏడాదిలోనే వేములవాడలో భారీగా అభివృద్ధి పనులు**

**- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

వేములవాడ, ప్రభాతవార్త:

చుట్టపు పర్యటనలు మానుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హెచ్చరించారు. శుక్రవారం వేములవాడలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాల్క సుమన్ తీరుపై తప్పుబట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 ఏళ్లలో వేములవాడ నియోజక వర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గెలిచిన తర్వాత 700 కోట్లతో అభివృద్ధి పనులు మొదలు పెట్టారని చెప్పారు. రాజన్న ఆలయానికి 150 కోట్లు, రహదారుల కోసం 46 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ హయాంలో మూడో బ్రిడ్జి, కలికోట సూరమ్మ ప్రాజెక్ట్, మల్కాపేట రిజర్వాయర్, గుడి చెరువు పనులు పెండింగ్‌లో పడ్డాయని, ప్రస్తుతం వాటిని వేగంగా పూర్తి చేస్తున్నామని వివరించారు.



గతంలో అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు చేయడం తగదన్నారు. పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గతంలో ఆది శ్రీనివాస్ నాయకత్వాన్ని మెచ్చుకున్న బాల్క సుమన్ ఇప్పుడు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. దళితులకు 10లక్షలు, మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇళ్ల హామీలను బిఆర్ఎస్ విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేవస్థానం అభివృద్ధి, డ్రైనేజీ పనులు, చౌరస్తాల అభివృద్ధి చేపడుతోందని వివరించారు. బాల్క సుమన్ చుట్టపు పర్యటనలకు వచ్చి అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలున్నారు.

## నిధుల మంజూరులో వివక్షత తగదు..!

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పక్షపాత వైఖరి**

**-అన్ని గ్రామాలకు నిధులు కేటాయించాలని సర్పంచ్‌ల డిమాండ్**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ప్రజాపాలన అంటూ పలు గ్రామాలకు అభివృద్ధి నిధులు మంజూరు చేయకపోవడం సరికాదని సర్పంచ్‌లు కుంటెల్లి నాగరాజు, మంతెన గీతాంజలి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు ఉన్న గ్రామాలకు మాత్రమే నిధులు మంజూరు చేయడం సరికాదన్నారు. గ్రామాలాభివృద్ధే ప్రధాన ఎజెండా అంటూ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు ఉన్న గ్రామాలకు నిధులు మంజూరు చేయక వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. ప్రజాక్షేత్రం ప్రతి ఒక్కరూ సమానులేనని పార్టీ నుండి వచ్చిన అభివృద్ధి నిధులు అధికార పార్టీల సర్పంచ్‌లకు ఇవ్వండి కానీ ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు అన్ని గ్రామాలకు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. అలాగే ఇటీవల ప్రతి గ్రామగ్రామాన ఆరు గ్యారంటీలు అందిస్తున్నామని చెప్పడం తప్ప, అందులో కూడా వివక్ష చూపడమేంటని మండిపడ్డారు. హనుమంతుడు లేని గ్రామం లేదు, ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని గొప్పలు చెపుతూ రెండో విడుతలో అర్హులైన పేద ప్రజలకు చాలా గ్రామాలలో కేటాయించలేదన్నారు. మరి బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లుగా ఉన్న గ్రామాలలో ప్రభుత్వ విప్‌కు ఓట్లు వేయాలద అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ పాలనలో పార్టీలకతీతంగా నిధులు ఇవ్వడంతో పాటు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించేలా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేశారన్నారు. ఇలా వివక్ష చూపి సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోతే ప్రజలే తగిన సమాధానం చెపుతారని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై గ్రామస్తులకు అవగాహన

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో అరైవ్అలైవ్ కార్యక్రమంలో భాగంగా రుద్రంగి పోలీస్ ఆధ్వర్యంలో నాయకులు, గ్రామస్తులకు రోడ్డుప్రమాదాల నివారణపై రుద్రంగి ఎఎస్ఐ రవీంధర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలుతీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రజల్లో, యువకుల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలన్నారు. మద్యం తాగి వాహనం నడపడం, రాంగ్ సైడ్‌డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సిగ్నల్ జపింగ్ వంటి నిరక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. అనంతరం అంబులెన్స్ సిబ్బంది గణేష్ గుండెపోటు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర సమయంలో చేయవలిసిన సీపీఆర్పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు జెడ్పీ మాజీ చైర్పర్సన్ పరామర్శ

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రానికి చెందిన చింతపల్లి అంజలి అనారోగ్యంతో మృతిచెందగా, ఆశిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన నల్మసు సత్తవ్వ అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాలను కరీంనగర్ ఉమ్మడి జెడ్పి మాజీ చైర్ పర్సన్ తులా ఉమా శుక్రవారం పరామర్శించారు, బాధిత కుటుంబాలను ఓదార్చి ధైర్యం చెప్పారు, తుల ఉమా వెంట మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య నాయకులు బత్తుల కమలాకర్, రవీందర్ రెడ్డి ఉన్నారు.



## పార్టీలకు అతీతంగా హిందూ సమ్మేళనంలో పాల్గొనండి

**-బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్ర మాన్ని పార్టీలకు అతీతంగా విజయవంతం చేద్దామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ పిలుపునిచ్చారు. పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజలను సమ్మేళనానికి ఆహ్వానిస్తూ నవధాన్యాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండించాలంటే హిందువులందరూ ఐక్యంగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ఐక్యతను చాటే వేదికగా ఈ హిందూ సమ్మేళనం నిలవాలని ఆకాంక్షించారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం సాయంత్రం నిర్వహించనున్న హిందూ సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేగుల మల్లికార్జున్, ద్వారక శ్రీదేవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తే సహించేది లేదు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి



**చందుర్తి ప్రభాతవార్త** పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన అనుచిత వ్యాఖ్యలను చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి తీవ్రంగా ఖండించారు, శుక్రవారం ఆయన చందుర్తిలో మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం మూడున్నర కోట్ల ప్రజలు చేసిన ప్రాణత్యాగాలను, పోరాటాన్ని కించపరిచేలా మాట్లాడటం బీజేపీ అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. చట్ట బద్ధంగా, రాజ్యాంగ ప్రక్రియ ద్వారా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని భారత్‌పాకిస్థాన్ విభజనతో పోల్చడం తేజస్వి సూర్య అవివేకానికి పరాకాష్ట అన్నారు ఆయనకు రాజ్యాంగం పట్ల గానీ, ప్రజాస్వామ్య విలువల పట్ల గానీ కనీస గౌరవం లేదన్నారు.

# వేములవాడ వార్త

## సిపిఎస్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

-చందుర్తిలో ఉద్యోగుల నిరసన

చందుర్తి ప్రభాతవార్త:



సిపిఎస్ ఉద్యోగుల సమస్యలను( డిమాండ్లను) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చందుర్తి మండల సిపిఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎడ్ల కిషన్, రమాదేవి లు అన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం భోజన విరామ సమయంలో చందుర్తి తాహాసిల్దార్ లాగిశెట్టి భూపతికి వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 2023 కమిషన్ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగులకు హెల్త్ కార్డులను అందజేయాలని, పెండింగ్ మెడికల్ బిల్లులు ఇవ్వాలని అన్నారు, సిపిఎస్ లో అంతం చేసి ఓపిఎస్ పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు, పిఆర్సిని జూన్ రెండు నుండి అమలు చేయాలని అన్నారు, ఉద్యోగుల 14 వేల కోట్ల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు బెనిఫిట్స్ ను వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, జి పి ఓ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-అగ్నిమాపక ఇన్చార్జి అధికారి సిహెచ్ సాయిలు**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వేములవాడ అగ్నిమాపక ఇన్చార్జి అధికారి సిహెచ్ సాయిలు అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రులలో తప్పనిసరిగా అగ్ని ప్రమాద నివారణ చర్యలు పాటించాలని సూచించారు. ఏమైనా ప్రమాదాలు సంభవించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించామని చెప్పారు. ప్రతి మూడు మాసాలకు ఒకసారి మార్క్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ ఫైటర్ చంద్రశేఖర్, ఉపేందర్, ప్రేమ్ చంద్, జీవన్ రెడ్డి, ఆసుపత్రి నిర్వహకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు పాటించాలి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ఎండ తీవ్రత అధికంగా ఉన్న తరుణంలో ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ జలగం అరవింద్‌రావు కోరారు. కొలనూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులపను క్షేత్రస్థాయిలో పరిశీలించి కూలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలో జాగ్రత్తలు పాటించకపోతే వడదెబ్బ తగిలి ఆనారోగ్య బారినపడే అవకాశం ఉందని సూచించారు. ఇక్కడ ఎపీవో శ్రీనివాస్, ఉపసర్పంచ్ బిట్ల బాబు, ఫీల్డ్‌అసిస్టెంట్ చందులాల్ తదితరులు ఉన్నారు.



# కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

### -గొల్లపల్లి నుంచి భారీగా జనసమీకరణ లక్ష్యం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు పిలుపునిచ్చారు. సభ ఏర్పాట్లలో శుక్రవారం గొల్లపల్లి మండలానికి విచ్చేసిన ఆయనకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శాలువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని ముఖ్య నాయకులతో కలిసి బహిరంగ సభ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న తరుణంలో, ఎన్నో సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు.ఈ సభను లక్ష మందికి పైగా జనసమీకరణతో నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామని, గొల్లపల్లి మండలం నుంచి కనీసం 4 వేల మంది పాల్గొనేలా లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని సూచించారు. కార్యకర్తలు నాయకులు సకాలంలో సమావేశానికి చేరుకునేలా ప్రణాళికల రూపొందించుకోవాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ , మాజీ సింగల్ విండో అధ్యక్షులు గందె వెంకట మాధవరావు, యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్,బిఆర్ఎస్వి అధ్యక్షులు ఆవారి చందు, సర్పంచులు గోలి గంగారెడ్డి, సిద్ధెంకి లక్ష్మిమల్లారెడ్డి,నవ్వ అంజన్న , సల్లూరు శోభన్ గౌడ్,నాయకులు ఓరగంటి అశోక్ రావు ,కనుకుట్ల లింగరెడ్డి, కచ్చు కొమురయ్య,మారం రాజశేఖర్,మ్యాకల లింగరెడ్డి, కొక్కుల భూమయ్య, బోయపోతుల వనిత, బొల్లం రమేష్ ,కోమల జలంధర్, కలకోట సత్యం ,తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:



ఉద్యోగస్తులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ తాసిల్దార్ ఆనంద్ కుమార్ కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ రెండు వరకు పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు రెండు విడతల్లో చెల్లించాలని, సిపిఎస్ రద్దుచేసి 2003 డిఎస్ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం తక్షణమే అమలు చేయాలని, మే 1 నుండి హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎలుగు మునీందర్, ప్రవీణ్ రెడ్డి, నేదరి లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలంటూ ఉపాధ్యాయుల వినతి

ధర్మపురి,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు, నూతన పి ఆర్ సి ని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రెవిన్యూ అధికారులకు వినతి పత్రం అందించారు. జూన్ 2 వరకు ప్రభుత్వం ఇందుకు సంబంధించి ప్రకటనను విడుదల చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే బకాయి పడ్డ డి ఏ లను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు బండి మహేష్, బక్కశెట్టి రవీందర్,కాశెట్టి రమేష్,శీలం రాజేష్,బండి ప్రవీణ్, మండల బాధ్యులు శ్రీనివాసరావు,రాజేష్,, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం కమిటీ సదర్ అధ్యక్షుడిగా షబ్బీర్

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణ ముస్లిం కమిటీ సదర్ అధ్యక్షుడిగా మహమ్మద్ షబ్బీర్ విజయం సాధించారు. ధర్మపురి ముస్లిం కమిటీ అధ్యక్ష పదవి కోసం ధర్మపురి పట్టణంలో శుక్రవారం ఎన్నికలు నిర్వహించగా, మహమ్మద్ షబ్బీర్, షేక్ జైనుద్దీన్ లు పోటీలో పాల్గొన్నారు..ఇట్టి ఎన్నికల్లో 358 ఓట్లు పోల్ కాగా షబ్బీర్ కు 224 లభించగా,జైనుద్దీన్ కు 132 ఓట్లు లభించాయి. షబ్బీర్ 92 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా,మైనార్టీ సంఘం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.

## 19న ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో 2627 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం ఈ నెల 19వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సుంకరి రవి తెలిపారు.ఈ పరీక్ష ద్వారా 6వ తరగతితో పాటు ఖాళీగా ఉన్న 7, 8, 9, 10 తరగతుల సీట్లకు విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. ప్రవేశానికి దరఖాస్తు చేసిన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా తమ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కావాలని సూచించారు.ఉదయం 9 గంటలకు 6వ తరగతి ప్రవేశ పరీక్ష, మధ్యాహ్నం 1 గంటకు 7, 8, 9, 10 తరగతుల ప్రవేశ పరీక్షలు నిర్వహించబడతాయి.విద్యార్థులు సమయానికి ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకుని హాల్ టికెట్‌తో పాటు హాజరు కావాలని ప్రిన్సిపల్ సూచించారు.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న జిల్లా అదనపు న్యాయమూర్తి

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి దేవాలయాన్ని జగిత్యాల జిల్లా అదనపు న్యాయమూర్తి సునిత శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు,అర్చకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు,వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారి శేష వస్త్రాన్ని అందించారు.దేవస్థానం ఈవో శ్రీనివాస్ వారిని ఘనంగా సన్మానించి,స్వామి వారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## మృతుని కుటుంబానికి బీజేపీ శ్రేణుల ఆర్థిక సాయం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బీజేపీ పార్టీ సీనియర్ కార్యకర్త అయిన మల్కాపురం నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మాజీ సర్పంచ్ బీజేపీ నాయకులు కంకణాల జ్యోతిభస్ ఆధ్వర్యంలో పెద్దాపూర్ గ్రామ బీజేపీ కార్యకర్తలు 26 మంది ద్వారా 14500/ రూ.,జమ చేసి మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తీగల అశోక్ (వార్డు సభ్యులు),ముదిరాజ్ సంఘము మాజీ అధ్యక్షులు బొజ్జ కనుకయ్య,సంకెండ్ల నర్సయ్య,బోడ రాంగోపాల్ రెడ్డి,దాడి మల్లయ్య,గుర్రం రాజేశం తదితరులు పాగోన్నారు.



# ధర్మపురి వార్త

## జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మిక పర్యటన

### -మండలంలోనిర్మాణం అవుతున్న పలు భవనాల పరిశీలన

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల కేంద్రంతో పాటు యశ్వంతరావు పేట గ్రామంలో శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా పర్యటించారు. యశ్వంతరావుపేటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. అనంతరం బుగ్గారంలోనిఎదుల బోర్లలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం,మూడు గ్రామ సమైక్య భవనాల నిర్మాణం,మండల తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులను,నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఆయా కాంట్రాక్టర్ లతో, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో, సంబంధిత శాఖల అధికారులతో ఆయన మాట్లాడారు. నిర్మాణ పనులు త్వరగా, నాణ్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు. బిల్లుల చెల్లింపులు కూడా త్వరలోనే అవుతాయని, పనులు ఆలస్యం కాకూడదని తెలిపారు.డీఆర్డీఏ పిడి రఘువరన్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ గౌడ్, మండల తహసీల్దార్ భూమేశ్వర్, ఇంచార్జ్ ఎంపిడివో అనుమల్ల వాసవి, ఎపిఎం రమాదేవి,వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ, ఉప సర్పంచ్ జంగ లావణ్య, వార్డ్ సభ్యులు బెజ్జారపు రాజు, పంచాయతీ కార్యదర్శి అక్బర్, విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, విడిసి కోర్ కమిటీ చైర్మన్ పెద్దనవేని రాగన్న, కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సా గౌడ్ తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష

### -ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. రాం నర్సింహారెడ్డి

ఎండపల్లి ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎండపల్లి వెల్గటూర్ ఉమ్మడి మండలాల పోలీస్ స్టేషన్ పరిధి లోని రాజారాం పల్లి చౌరస్తా లో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో స్థానిక వెల్గటూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఉదయకుమార్ మరియు సిబ్బందితో కలసి వాహన తనిఖీ నిర్వహించారు. వాహన తనిఖీలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి సిఐ రాంనర్సింహారెడ్డి, మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, త్రాగి నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. వాహన దారులు విధిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడిపితే తల్లి దండ్రుల మీద కేసులు నమోదు చేయబడుతాయని వాహన దారులకు సూచించారు.

## భారీగా పేరుకపోయిన చెత్తా చెదారం తొలగింపు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని 7 వ వార్డులో (నాగపల్లి క్రాస్ రోడ్డు) శ్రీరాంసాగర్ కాల్వలో భారీగా చెత్తాచెదారం, మురుగునీరు పేర్కొనిపోయింది. ఈ మేరకు శుక్రవారం జె.సి.బి ద్వారా వీటిని తొలగించే కార్యక్రమాన్ని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ప్రారంభించారు. శ్రీరాంసాగర్ కాలువలో పేరుకపోయిన చెత్తా చెదారం, మురుగునీరు, పిచ్చి మొక్కలు, చెట్ల మూలంగా దుర్వాసన వెదజల్లడం, దోమలు భారీగా పేర్కొనపోగా స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వీటిని తొలగించే కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ సభ్యులు ఖండే సాహితీ పోశం, సెక్రెటరీ గంగుల సంతోష్, స్థానిక నాయకులు భవాని సదానందం, ఆరెపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసుల సాధికారతే లక్ష్యం

**◗తెలంగాణ పోలీస్ శాఖలో మహిళా రిజర్వేషన్ల అమలు**

**◗రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ పోలీసు శాఖ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాల్లో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి పాల్గొన్నారు. రోడ్డు భద్రత అవగాహన సదస్సు అనంతరం, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో విజయవంతంగా కొనసాగుతున్న షీ లీడ్స్ మహిళా పోలీసుల ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా డిజిపి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు శాఖలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని, రాష్ట్ర ఏర్పాటు అనంతరం సివిల్ విభాగంలో 33 శాతం, ఏఆర్ విభాగంలో 10 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు డీజీపీ తెలిపారు. తెలంగాణలో ప్రారంభమైన షీ టీమ్స్ నమూనాను నేడు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని ఆయన కొనియాడారు. 2016లో హైదరాబాద్‌లో ప్రారంభమైన భరోసా కేంద్రాలు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 35 కేంద్రాలకు విస్తరించాయని, వీటి పనితీరును సుప్రీంకోర్టు సైతం అభినందించడం రాష్ట్ర పోలీసు శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం సిపి గౌష్ ఆలం షీ లీడ్స్ కార్యక్రమ విశిష్టతను వివరిస్తూ మహిళా పోలీసులకు నాయకత్వ లక్షణాలు, సైబర్ క్రైమ్ అవగాహన, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, అత్యవసర సమయాల్లో ప్రాణాలను రక్షించే సిపిఆర్ పై నిపుణులతో శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో విధుల నిర్వహణ కోసం 40 మంది బ్లూ కోల్ట్ సిబ్బందికి 20 స్కూటీలు, పెప్పర్ స్ప్రేలు, హాట్ బాక్సులను డీజీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థుల్లో సైబర్ సేఫ్టీ మరియు డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు స్నేహిత కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతున్నట్లు సీపీ వివరించారు. మహిళా పోలీసులు వృత్తిపరంగానే కాకుండా, సామాజికంగా శక్తివంతమైన నాయకులుగా ఎదిగేందుకు షీ లీడ్స్ ఒక గొప్ప వేదికగా నిలిచిందని అన్నారు.

# సుర్రుమంటున్నాడు.సూరీడు.. భగభగమంటున్న భానుడు!

**●నాలుగైదు రోజులుగా పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు**

**●ఉక్కపోత, వేడిగాలులతో జనాలు ఉక్కిరిబిక్కిరి**

**●బయటకు వెళ్లొద్దంటూ వైద్యుల సూచన**

ప్రభాతవార్త కోనరావుపేట




సుర్రుమంటున్నాడు.సూరీడు బగ్గుమంటున్న భానుడు ఉదయం 9 దాటిదంటే చాలు ఎండమండిపోతోంది. జనం ఇంటి నుండి కాలు బయట పెట్టాలంటనే భయడిపోడుతున్నారు. గత నాలుగైదు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో అత్యవసరమైతే తప్పా బయటకి వెళ్లరాదని, ఇంటిపట్టునే ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మూడురోజులుగా గరిష్ట ఉష్ణోగ్రత 42 డిగ్రీల సెల్సియస్ దాటడంతో జనం ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రానున్న మరో మూడురోజులు ఉష్ణోగ్రతలు మరింత తీవ్రతమయ్యే అవకాశాలు: ఉన్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. పెరిగిన ఉష్ణోగ్రతల ప్రభావంతో వడగాలులు ఎక్కువ వీచే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేసింది. జిల్లా మొత్తం జోన్ అలర్ట్ లో ఉంది. వడగాలుల ప్రభావంతో అనారోగ్యాలబారిన పడుతున్నారు.

### ఎండ వేడిమికి కూలీల గోస

ఉదయం 9 నుంచే ఎండ దంచి కొడుతుండగా.. మధ్యాహ్నం 12 గంటల తర్వాత రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. సాయంత్రం 6 గంటల తర్వాతగానీబయటకు వెళ్లొద్దంటూ వైద్యుల సూచజనాలు బయటకురాని పరిస్థితి నెలకొంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు అల్లాడిపోతున్నారు. ఎండల వేళ ఉపాధి కూలీలు, వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు అవస్థలు పడుతున్నారు. ఉపాధిహామీ కూలీలకు పనిస్థలాల వద్ద బెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో ఎండలోనే మాడిపోతున్నారు. వీధివ్యాపారులు నిలువ నీడలేక మండుటెండలోనే అమ్మకాలు సాగిస్తున్నారు. ఎండ నుండి ఉపశమనం కోసం శీతలపానీయాలను ఆశ్రయిస్తున్నారు.

### జోరుగా శీతల పానీయాల వ్యాపారం

ఎండవేడిమి నుంచి ఉపశమనం కోసం ప్రజలు శీతలపానీయాలను ఆశ్రయిస్తున్నారు. రోడ్డుగుండా శీతల పానీయాల తోపుడుబండ్లు, కర్బుజా, తాటి ముంజలు, పాలపండ్లు, కొబ్బరి దుకాణాలు వెలిశాయి. ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కోసం ప్రజలు వాటిని కొనుగోలు చేయడంతో గిరాకీ ఊపందుకుంది.

### ఆరోగ్య జాగ్రత్తలు అవసరం

వేసవికాలంలో ఆరో గ్యాన్ని కాపాడు కోవడానికి తగు వైద్య సలహాలను పాటించాలి. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, ఓఆర్ఎస్ సీడ్స్, సబ్జాగింజలు కలిపిన నీటిని తాగాలి. కెఫీన్ (టీ. కాఫీ), ఆల్కహాల్, శీతల పానీయాలను తగ్గించాలి. తేలికపాటి ఆహారం, సులభంగా అరిగే ఆహారాన్ని తీసుకోవాలి. మసాలాలు, నూనెలో వేయించిన పదార్థాలను తగ్గించాలి. అధిక దాహం, నోరు ఎండిపోవడం, నీరసం, కళ్లఉ తిరగడం లేదా తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

### ఎండాకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**-డాక్టర్ సురేష్ కొనరావుపేట**

ప్రభుత్వ ఆసుపత్రిఆరుబయట పనిచేసేవారు తరచూ నీళ్లు తాగాలి. ఆత్యవసరమైతే తప్పా బయటికి వెళ్లకూడదు. ప్రయాణాలను వాయిదా వేసుకోవాలి, ఎండలోకి వెళ్లేవారు గొడుగు, టోపీ కళ్లజోడు ధరించాలి. ముఖానికి టవల్ లేదా కర్చీఫ్ చుట్టుకోవాలి. తరచూ నీళ్లు లేదా పండ్ల రసాలు తీసుకోవాలి, త్వరగా జీర్ణమయ్యే తేలికపాటి ఆహారం. పండ్లు, కూరగాయలు తినాలి. మశాలాలు, మాంసాహారానికి దూరంగా ఉండాలి. ఎక్కువ పీచు పదార్థాలు గల ఆకుకూరలు కూరగాయలు, పప్పు దినుసులను వంటలో చేర్చుకోవాలి. అందుబాటు ధరలో ఉండే సీజనల్ పండ్లను తినాలి. వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. నిమ్మరసంలో ఉప్పు, చక్కెర కలిపి తాగాలి. ఎక్కువ వేడిగాలిలో తేము ఎక్కువగా ఉన్న సమయంలో పనులు తగ్గించుకోవాలి

# ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడటంలో సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ కీలకం

జత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రోజున "అరైవ్ అలైవ్"కార్యక్రమంలో భాగంగా ఫస్ట్ రెస్పాండర్స్ కు సిపిఆర్, ఫస్ట్ ఎయిడ్ పై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స అందించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన మొదటి గంటను గోల్డెన్ అవర్‌గా పరిగణిస్తారని, ఈ సమయంలో సరైన చికిత్స అందితే అనేక ప్రాణాలను రక్షి ంచవచ్చని ఆయన వివరించారు. శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన కల్పించడం కోసమే ఈ శిక్షణ ఇస్తున్నామని, సోషల్ మీడియాలో చూసి సరైన అవగాహన లేకుండా సిపిఆర్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు. రోడ్డు ప్రమాద బాధితులను కాపాడి ఆసుపత్రికి తరలించే వారికి కేంద్ర ప్రభుత్వ "రహా వీర్" పథకం ద్వారా 25,000 రూపాయల నగదు పారితోషికం, ప్రశంసా పత్రం అందజేస్తామని వెల్లడించారు. "గుడ్ సమారిటన్"చట్టం ప్రకారం సహాయం చేసిన వారికి ఎలాంటి పోలీస్ కేసులు లేదా చట్టపరమైన ఇబ్బందులు ఉండవని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ శ్రీలత, డాక్టర్ శ్రీని వాస్, రాజేందర్, సుధీర్, లవ కుమార్, శ్రీకాంత్ డి సి ఆర్ బి సబ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్, ఫస్ట్ రెస్పాండర్స్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త:




పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లాలోని ధర్మపురి శాసనసభ నియోజకవర్గానికి సంబంధించినటువంటి బుగ్గారం, ధర్మపురి, వెల్లటూరు, ఎండపెల్లి మరియు గొల్లపెల్లి మండలాల పరిధిలోని అన్ని గ్రామ పాఠశాలల్లో ఉన్నటువంటి చిన్న తరహా, పెద్ద తరహా మరమ్మత్తులు మరియు అదనపు తరగతి గదులు ఎన్ని అవసరమని సంబంధిత ఎంఈఓ లను రివ్యూ చేయడం జరిగింది. మండలాల వారిగా సమీక్ష చేసి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపితే తగిన విధంగా బడ్జెట్ కేటాయించి త్వరలో అట్టి పనులు పూర్తి చేయించగలమని అందుకు మీరందరూ సహకరించి విద్యాభివృద్ధికి పాటుపడాలని కోరారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ కేజీబీవీ బీర్పూర్ గురించి శాశ్వత భవనానికి అనుమతి తీసుకొని పర్మినెంట్ బిల్డింగ్ ఏర్పాటు అయ్యేలా రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి పెట్టి అన్ని విషయాల్లో చక్కగా బోధించాలని అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అల్పాహార పథకాన్ని అందించగా తప్పనిసరిగా విద్యార్థులకు అందించేలా, ఇట్టి విషయం తల్లిదండ్రుల కు తెలియజేసేలా తగిన జాగ్రత్తలు వహించి వచ్చే విద్యా సంవత్సరంలో పిల్లల సంఖ్య కూడా పెరిగేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎంఈఓ లు పిల్లల సంఖ్యకు అనుగుణంగా అత్యవసరమైన వాటిని ముందుస్థాయిలో ఉంచాలని మరొకసారి రివ్యూ చేసి కార్యాలయానికి పంపించగలరని సూచించారు. అదేవిధంగా బీసీ హాస్టల్, మైనారిటీ హాస్టల్, ఎస్టీ హాస్టల్లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మరమ్మతులకు గాని, పెయింటింగ్ చేయడానికి గాని అవసరం ఉంటే ప్రపోజల్స్ పంపగలరని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్ ) బి.రాజ గౌడ్, దీనివీ కె. రాము, జిల్లా టి డబ్ల్యూ ఐడిసి ఇంజనీరు సత్యనారాయణ రావు, జిల్లా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి సేవలు మెరుగుపరచాలి

**-గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-పరిశుభ్రత, సీసీ రోడ్డు పనులపై ఆదేశాలు.. అదనపు ఓపీ బ్లాక్‌పై దృష్టి**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మెడికల్ ఓపీ, న్యూ బ్లాక్, ఐసీయూ, అత్యవసర విభాగం, డ్యూటీ డాక్టర్ల గదులను పరిశీలించి, రోగులకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను వేగవంతం చేయాలని ఇంజనీర్లకు ఆదేశించారు. పరిశుభ్రత, శానిటేషన్ పనితీరును మెరుగుపరచాలని సంబంధిత సంస్థకు సూచించారు. తక్షణమే తనను కలిసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బెడ్ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మెడిసిన్ విభాగానికి అదనంగా ఓపీ బ్లాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. ల్యాబ్ పరికరాలు, ఏసీలు వంటి సదుపాయాల్లో లోపాలు తలెత్తిన వెంటనే మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. ఈ పర్యటనలో వైద్యులు కృపా బాయి, రాజు తదితరులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## జూలపల్లిలో హిందూ కుటుంబాల సమ్మేళనం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో హిందూ కుటుంబాల సమ్మేళనం కరపత్రాలను శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పాఠకుల అనూష,పాలకవర్గ సభ్యులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాఠకుల అనూష మాట్లాడుతూ మండలంలోని హిందువులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. హిందూ కుటుంబాల ఐక్యత,ఆరోగ్యకర జీవన విధానం,ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు రేపు(19వ తేదీన ఆదివారం) సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆరోగ్య-ఆధ్యాత్మిక హిందూ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం ను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సమ్మేళనం ద్వారా కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం, భారతీయ సంస్కృతి-సంప్రదాయాలను పరిరక్షి ంచడం, యువతలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడం ప్రధాన లక్ష్యాలుగా నిర్వాహకులు తెలిపారు. కుటుంబ సమైక్యత, ధార్మిక జీవన విధానం, మనోబలం పెంపు వంటి అంశాలపై ప్రముఖ ఆధ్యాత్మిక వక్తలు ప్రసంగించి మార్గదర్శనం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా శ్రీకృష్ణ అష్టాంగ యోగ, ఆధ్యాత్మిక సేవా సంస్థ స్థాపకులు శ్రీ కోటి కలింగ మహారాజ్ గురూజీ, అద్వైత శ్రీ చక్రపీఠం బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రి పాల్గొని ఆధ్యాత్మిక జీవన విధానం, కుటుంబ విలువలు, ధార్మిక చైతన్యం పై ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా సమ్మేళనంలో పాల్గొనే ప్రతి కుటుంబానికి మన ధర్మానికి ప్రతీకగా నిలిచే, కొండగట్టు ఆంజనేయ స్వామి వారి ఆలయంలో అర్చన చేయించిన కాషాయ ధ్వజాన్ని అందజేయనున్నారు. అదేవిధంగా జీవన సారాన్ని బోధించే పవిత్ర గ్రంథమైన భగవద్గీత ప్రతులను కూడా పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించబడుతుంది. మండల పరిధిలోని హిందూ కుటుంబాలు, మహిళలు, యువత పెద్ద ఎతున పాల్గొని విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నగునూరి లత, మేరుగు రమేష్, ఆవుల రాజు, మల్లెత్తుల నర్సయ్య, ఎదుల్ల కనుకయ్య, మానుమండ్ల రామమ్మ, గీస స్వప్న, బండారి కనకమ్మ, బాణాల సులోచన, బొంగాని అనిత, పాఠకుల జ్యోత్స్న, శ్రీకృష్ణ అష్టాంగ యోగ టీం సభ్యులు అమరగాని ప్రదీప్ కుమార్, ఎలిగేటి శ్రీనివాస్, కనపర్తి రాజేందర్, పాఠకుల అనిల్, పెద్దల ఐలయ్య, అమరగాని పురుషోత్తం, వైద్య లక్ష్మణ్, పోతు రమేష్, కంచి శ్రీనివాస్, బాణాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం

సర్పంచ్ ఉప్పు లక్ష్మి



**సుల్తానాబాద్,ప్రభాతవార్త:** గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ ఉప్పు లక్ష్మి తెలిపారు. సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామంలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో కరీంనగర్‌కు చెందిన మెడికవర్ ఆసుపత్రి సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రముఖ వైద్యులు డా. నాగరాజు (ఎండీ జనరల్ ఫిజీషియన్), డా. తాహా (ఎంఎస్ సర్జన్) రోగులను పరీక్షి ంచి తగిన వైద్య సలహాలు, సూచనలు అందించారు. శిబిరాన్ని సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, మార్కెటింగ్ హెడ్ కోట కర్ణకర్, టీమ్ లీడర్లు హరీష్, సంజీవ్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ అవర్“లో వైద్యం తో ప్రాణాలు కాపాడుకుందాం

ఓదెల, ప్రభాతవార్త:




రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి “గోల్డెన్ అవర్“లో సరైన వైద్య సహాయం అందిస్తే బాధితుడి ప్రాణాన్ని కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేష్ అన్నారు. ఖీఅరైవ్ అలైవ్ఖీ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో శుక్రవారం “గోల్డెన్ అవర్ రెస్పాన్స్“ శిక్షణా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూరోడ్డు ప్రమాదం వంటి అత్యవసర సమయాల్లో బాధితుడికి దగ్గరగా ఉన్నవారు వెంటనే స్పందించి వైద్య సహాయం అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని అన్నారు. అలా ఆస్పత్రికి చేర్చి ప్రాణాలు నిలిపిన వారిని “రాహ్ వీర్‌లుఖీగా గుర్తించి 25 వేల రూపాయ నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తాయన్నారు అదేవిదంగా ప్రమాదాలు జరిగిన చోటుకురక్షి ంచేందుకు వెళ్లే రహవీర్లకు కేసులు ఎదుర్కోవాల్సిన భయం లేదని స్పష్టం చేశారు. రహవీర్లకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. పోలీసు, ఇతర శాఖలు నుంచి ఎలాంటి కేసులు ఉండవన్నారు ప్రమాద సమయాల్లో ఆకస్మికంగా వచ్చే గుండెపోటు వచ్చినప్పుడు, గుండె కొట్టుకోవడం ఆగిపోతే, సకాలంలో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చుని, ఇది ఛాతీపై ఒత్తిడి కలిగించడం ద్వారా రక్త ప్రసరణను కృత్రిమంగా పునరుద్ధరించే అత్యవసర ప్రక్రియని, సకాలంలో సీపీఆర్ చేస్తే ప్రాణాలు నిలిచే అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సందర్భంగా సీపీఆర్ ప్రథమ చికిత్స, అత్యవసర కాల్స్, పీఎం రహత్, నగదు ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, గోల్డెన్ అవర్ రెస్పాన్స్ సమయం గురించి ప్రజలకు శిక్షణ, అవగాహన కల్పించారు. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. గ్రామీణ ప్రాంతాల్లో ట్రాక్టర్ల వాడకం ఎక్కువగా ఉండటంతో ప్రమాదాలు తగ్గించేందుకు ఎస్ ఐ ఆధ్వర్యంలో గుంపుల గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహనా కల్పించారు60 ట్రాక్టర్స్ కి రేడియం స్టిక్కర్స్ వేయించారు అలాగే ఎస్సై రమేష్ ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, లైట్లు సిగ్నల్స్ వాడకం, రాత్రి ప్రయాణాల్లో జాగ్రత్తలు, ఓవర్‌లోడింగ్ నివారణ వంటి అంశాలపై వివరించారు. అలాగే, ట్రాక్టర్లపై రేడియం స్టికర్లు అతికించి, రాత్రి విజిబిలిటీ పెంచేందుకు చర్యలు చేపట్టారు. ఈ స్టికర్లు చల్లని కాంతిలో మెరిసేలా ఉండి, ప్రమాదాలను తగ్గిస్తాయని ఎస్సై రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో కనగర్తి గ్రామ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి ఉపసర్పంచ్ సాయి రాణి ట్రాక్టర్ యూనియన్ ప్రెసిడెంట్ జాగిరి కిషోర్, వార్డు సభ్యులు ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్రైవ్ అలైవ్‌పై అవగాహన సదస్సు

జూలపల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న,99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అర్రివె అలివె అవగాహన కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జూలపల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ అందరూ విధిగా రోడ్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి. ఆల్కహాల్ సేవించి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదు. ఎదైనా ప్రమాదం సంభవించినపుడు బాధితులను గోల్డెన్ అవర్ లో (ప్రమాదం సంభవించిన మొదటి గంట లోపు), ప్రథమ చికిత్స అందించి,108 ద్వారా ఆసుపత్రి కి చేరేలా చూడాలి. సిపిఆర్, రక్త స్రావం నివారణ చర్యలు తీసుకోవడం, ఆక్సిజన్ అందించడం, ఎముకలు విరిగినపుడు ప్రథమ చికిత్స కట్లు వేసి, తీవ్ర నష్టం జరగకుండా చూడటం ద్వారా చాలా వరకు ప్రమాదాలలో బాధితులను రక్షించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాద సమయంలో తొలి గంటే ప్రాణ రక్షణకు కీలకం

ఎస్సై చంద్రకుమార్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:




రోడ్డు ప్రమాదాల సమయంలో తొలి గంట అత్యంత కీలకమని, ఈ సమయంలోనే సరైన వైద్య సహాయం అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఎస్సై చంద్రకుమార్ తెలిపారు. అరైవ్ అలైవ్ క్యాంపెయిన్‌లో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఆటో డ్రైవర్లకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారికి ఆలస్యం చేయకుండా సమీప ఆసుపత్రికి తరలించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. గోల్డెన్ అవర్‌ను సక్రమంగా వినియోగిస్తే అనేక ప్రాణాలను రక్షించవచ్చని వివరించారు. ప్రమాద బాధితులను చూసిన వారు భయపడకుండా సహాయం చేయాలని, ఇది ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. అదేవిధంగా రహవీర్ పథకం గురించి వివరించి, ప్రమాద సమయంలో సహాయం చేసిన వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల వినూత్న బోధన పద్ధతులతో మెరుగైన ఫలితాలు సాధించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల వినూత్న బోధన పద్ధతులతో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం పెద్దపల్లి ఎంబీ గార్డెన్‌లో నిర్వహించిన ఎఫ్ఎలఎన్ జిల్లా కాన్క్లేవ్ 202526 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెడ్‌మాస్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల పఠన అవగాహన, రచనా నైపుణ్యం, గణితంలో గుణకారం, భాగహారం సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు తమ తరగతి గది బోధనలో వినూత్న పద్ధతులు అనుసరించాలని కోరారు. మండలాల వారీగా ఫలితాలను సమీక్షిస్తూ లోపాలు ఉన్న చోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎఫ్ఎలఎన్ ఛాంపియన్ పాఠశాలలకు ప్రశంస పత్రాలు ప్రదానం చేస్తూ గడ్డం జగదీశ్వర్, ఆర్. కిరణ్, కృష్ణ రెడ్డి, రవి, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పుష్పలత కృషిని అభినందించారు. వచ్చే విద్యా సంవత్సరానికి ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జి. శారద, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి.ఎం. షేక్, అలోక్ ప్రాజెక్ట్ సీఈఓ ప్రమోద్, ప్రతినిధి సమీద్ అహ్మద్, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, జిల్లా రిసోర్స్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## లీడ్ బ్యాంకు మేనేజర్ తో సమావేశం

**రామగిరి ప్రభాతవార్త** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, తహసీల్దార్ పర్నింది సుమన్ లు మేడిపల్లి రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష బ్యాంకర్ లను రైతుల వద్దకు పంపించారు. ఇండస్ట్రియల్ పార్క్ కింద రామగిరి ఖిల్లాలోని మేడిపల్లి శివారులో ప్రభుత్వం 200 ఎకరాల వ్యవసాయ భూమిని తీసుకుంది. ఈ క్రమంలో రైతులు కలెక్టర్ వద్ద పలు ప్రతిపాదనలు చేశారు. రైతులకు షూరిటి లేకుండా రూ.10 లక్షల రుణం ఇవ్వాలని, క్రాప్ లోన్ మాఫీ చేయాలని బ్యాంక్ అధికారులకు తేల్చి చెప్పారు. రైతులు మంగళవారం లోపు తమ ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని అధికారులు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ కొత్తరా మురళి, పెద్దపల్లి మేనేజర్ శ్రీధర్, రామగిరి ఆర్.ఐ కె.మహేష్ పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణా ప్రజలకు క్షమాపణ చెప్పాలి

ఎంపీ అవగాహన రాహిత్యానికి నిదర్శనం
రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి



**రామగిరి ప్రభాతవార్త** బిజెపి ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంట్ లో మాట్లాడిన మాటలను ఖండిస్తూ వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణములో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం నిర్వహించి ఏంపీ తేజస్వి సూర్య నిన్న పార్లమెంట్లో మాట్లాడిన మాటలను ఖండిస్తూ నిన్న జరిగిన పార్లమెంటు సమావేశాల్లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ తో పోల్చడం సరైంది కాదని ఇది అతని అవగాహన లేని తనానికి నిదర్శనం, అన్నారు ఆరు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు ఆంధ్ర దోపిడికి వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించు కొని నీళ్లు నిధులు నియామకాల కోసం ఎంతో రక్తతర్పణ చేశారని 1969 తొలి దశ ఉద్యమం లో 369 మంది మరవీరుల త్యాగాలు మరువలేనిది అన్నారు. అలాగే ,మాలి దశ ఉద్యమం లో 1200 మంది అమరవీరుల బలి దానంతో వచ్చిన తెలంగాణను పాకిస్తాన్ తో పోల్చడం తేజస్వి సూర్య సిగ్గు చేటని అవగాహన రాహిత్యానికి నిదర్శమని అర్థరహిత వ్యాఖ్యలను ఖండించారు , తెలంగాణ రాష్ట్రం ఏడల బిజెపి వైఖరి ఇదేనా ? దీనిపై బిజెపి పార్టీ సమాధానం చెప్పాలని లేదా ఎంపీ తేజశ్రీ సూర్యని పదవి నుండి వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. ఎంపీ తేజస్వి సూర్య క్షమాపణలు చెప్పేదాకా తెలంగాణ ప్రజలు వదిలే ప్రసక్తి లేదని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోతెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేశం, రాష్ట్ర కార్యదర్శి భక్తుల శంకర్, కొండ సమ్మయ్య యాకూబ్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్గల్ ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం ఎన్గల్ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వంగ తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష ్యసాధన కోసం కఠోర శ్రమ చేయాలన్నారు, తద్వారా తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు, విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో సర్పంచ్ అసినిపర్తి శోభారాణి సుధాకర్, ఉప సర్పంచ్ మ్యాకల జలంధర్ ,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీతరాణి విద్యా కమిటీ చైర్మన్ దర్ర లత ,మాజీ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయురాలు శ్రీలత, గీత, సంఘవి ,పల్లవి విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు తగ్గించాలి

డీఈవో భాస్కర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**రైతులు రసాయన ఎరువులు తగ్గించి భూసారాన్ని కాపాడాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ పేర్కొన్నారువ్యవసాయ, ఉద్యాన, సహకార శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం వెజిటేబుల్ వాలంటీర్లు, సహకార శాఖ కార్యదర్శులు, కృషి సఖులకు కూరగాయలు,ఆయిల్ పామ్ సాగు ప్రభుత్వ పథకాలపై అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ,వానాకాలంలో రైతులు దొడ్డు రకాలకు బదులు సన్న రకం వరి రకాలను సాగు చేయాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి నానో యూరియా,నానో డి.ఎ.పి వంటి ఆధునిక ఎరువులతో పాటు సేంద్రియ పద్ధతులను అవలంబించాలని కోరారు.

## ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్



**రామగిరి ప్రభాతవార్త** ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్ సర్వే శుక్రవారం రామగిరి మండలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సర్వేలో భాగంగా రామగిరి మండలంలోని ఆదివారంపేట,రాజాపూర్ గ్రామంలో గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహించారు. జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా గ్రామలలో సర్వే చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగాపట్టణాలను,గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన,అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్ లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు. తొలి విడతలో కుటుంబ యజమాని పేరు,సభ్యులు వారి విద్యా అర్హతల గురించి,చదువు మానేసిన,ఉన్నత చదువులు,వృత్తివిద్య కోర్సులు,ఉద్యోగం,స్వయం ఉపాధి,వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో,ఎన్ని గంటలు పని చేశారో,ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఇల్లందుల సంజీవ్,పుల్లెల భాగ్యలక్ష్మి ్మ కొమురయ్య,పంచాయతీ సెక్రటరీలు మెండే వేణుగోపాల్, దాసరపు కిరణ్,ఆశా వర్కర్లు,కాదాసి స్వప్న, సంధ్యా,అంగన్వాడి టీచర్లు ఇల్లందుల లలిత,కారోబార్ పరశురాములు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యూ మోడల్ బస్ షెల్టర్ల నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులు మంజూరు

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని పన్నూర్ మరియు నాగేపల్లి గ్రామాల ప్రధాన రహదారి ప్రాంతాల్లో న్యూ మోడల్ బస్ షెల్టర్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ సందర్భంగా రెండు గ్రామాలలో బస్ షెల్టర్ నిర్మాణానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ శుక్రవారం స్థల పరిశీలన చేశారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరు కాగాపన్నూర్ బస్ షెల్టర్ నిర్మాణానికి రూ. 10 లక్షలు, నాగేపల్లి బస్ షెల్టర్ నిర్మాణానికి రూ. 10 లక్షలు చొప్పున నిధులు కేటాయించబడ్డాయి. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, మంజూరైన నిధులతో అత్యాధునిక సౌకర్యాలతో బస్ షెల్టర్ల నిర్మాణం చేపట్టి, ప్రయాణికులకు త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి సారించారని, గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలనుమెరుగుపరచడం లక్ష ్యంగా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండావేన దివ్య సుధాకర్ తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లే రామ్మూర్తి, ఆదివారం పేట సర్పంచ్ ఇల్లందుల సంజీవ్, మాజీ సర్పంచ్ లు ఎరుకల ఓదెలు, తీగల సమ్మయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, టౌన్ అధ్యక్షులు కాటం సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒర్రె సది, గొల్లపల్లి రాజమల్లు, నాయకులు పెద్ది సమ్మయ్య, అర్జున్ రావు, యూత్ అధ్యక్షులు ఏరావేనే అజయ్, యూత్ ఉపాధ్యక్షులు సిద్ధం బన్నీ, నాగేపల్లి యూత్ అధ్యక్షులు వేగోలపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ సమ్మె కోసం జేఏసీ ఏర్పాటు

మంథని ప్రభాతవార్త:

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల సాధన కోసం ఈ నెల 22 నుండి నిర్వహించబోయే సమ్మెకు మంథని డిపోలో అన్ని యూనియన్లు కలిసి శుక్రవారం నూతనంగా జేఏసీ ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ జెఏసికి చీఫ్ అడ్వైజర్ గా రామ్ రెడ్డి, చైర్మన్ గా కేకే రెడ్డి, వైస్ చైర్మన్లుగా ఐలయ్య, నరసయ్య, కృష్ణ, కదిర్ కన్వీనర్లు గా గంధం రమేష్, పోచయ్య, శివ దర్శన్, ప్రభాకర్, జనార్ధన్, కుతుబుద్దిన్ , నరసయ్య, మహిళా కార్యదర్శిగా ఇంతియాజ్ బేగం, కో కన్వీనర్ గా మొండయ్య, పార్వతమ్మ ఎన్నికైనారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

చందుర్తి ఎస్ఐ రమేష్

చందుర్తి, ప్రభాతవార్త



వాహనాలు నడిపేవారు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ ఆన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి అరైవ్ !! అలైన్ రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నమన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించడం, సెల్ఫోన్ మాట్లాడటం నిషేధమన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదన్నారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ, వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటకం మల్లేశం, ఉప సర్పంచ్ ఇసాక్ హెడ్ కానిస్టేబుల్ మల్లేశం గ్రామస్థులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనాలి

పట్టణ మహిళల పిలుపు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



ఆర్ఎస్ఎస్ 100 శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేములవాడ పట్టణ మహిళలు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ, సనాతన ధర్మాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. కులాలకు అతీతంగా హిందువులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందని, ఎక్కడైనా హిందువులపై దాడులు జరిగితే అందరూ ఒక్కటిగా స్పందించాలన్నారు. ఈనెల 19వ తేదీన వేములవాడలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అంగన్వాడీ సేవలు డిజిటల్ విధానంతో మెరుగుపడుతాయి

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**అంగన్వాడీ సేవలు డిజిటల్ విధానంతో మెరుగుపడతాయనిరాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షీ ్మ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా ఖీమహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ" శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు "మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం"ను జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయో వృద్దులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీ సేవలను డిజిటల్ విధానంలోకి తీసుకురావడం ద్వారా పారదర్శకత పెరిగి, లబ్ధిదారులకు సమయానుకూల సేవలు అందుతాయని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వానికి అంగన్వాడీ కేంద్రాల్లోని సేవలను నివేదించడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు.

## నవోదయ సీటు సాధించిన విద్యార్థికి అభినందనలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రం లోని ప్రభుత్వామోధిత డార్విన్ స్కూల్లో



5వ తరగతి చదువుచున్న మార్క శివేంద్ర ఇటీవల వెలువడిన నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కే సమ్మిరెడ్డి తెలిపారు. వీరు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాలైన పోటీ పరీక్షలకు సంబందించిన తగు శిక్షణ ఇవ్వటం లో తమ ఉపాధ్యాయ బృందం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి పృథ్వీదర్ గౌడ్ పాల్గొని విద్యార్థి శివేంద్రను అభినందించారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు సతీష్, రమ హర్షం వ్యక్తం చేశారు.

## ఆల్గునూర్ లో చలి వేంద్రం ఏర్పాటు...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అలుగునూరులో యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు ముంజ



స్వాతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. అలుగునూర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చే ప్రయత్నం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ముంజ శ్రీకాంత్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగిరెడ్డి స్వామి రెడ్డి గోపు మల్లారెడ్డి కంది లక్ష్మీ మ్నారాయణ రెడ్డి కంది అశోక్ రెడ్డి ముంజ రాములు పురంశెట్టి అనోహార్ సింగం శ్రీనివాస్ గూడ కనకయ్య తాళ్ళపెల్లి ప్రశాంత్ పడాల రమేష్ కుంభాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు..

## నల్ల బ్యాడ్జీలతో యూనివర్సిటీ బోధనేతర సిబ్బంది నిరసన

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బంది శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు .జూన్ 2వ తేదీలోగా పీఆర్సీని అమలు చేయాలన్నారు. సీపీఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనీ తెలిపారు .ముఖ్యంగా 2004 సెప్టెంబర్ 1 లోపు నియమితులైన వారికి తక్షణమే ఓపీఎస్ వర్తింపజేయాలి, పెండింగ్‌లో ఉన్న డీఏలు, రిటైరైన ఉద్యోగుల బిల్లులన్నీ వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డ్స్ విధానాన్ని తక్షణమే అమలులోకి తీసుకురావాలనీ తెలిపారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై. కిషోర్, సూపరింటెండెంట్ భీమయ్య, నర్సయ్య, లచ్చయ్య, సంతోష్, సాయి, శ్రీకాంత్, పాల్గొన్నారు.



## ఏబీపీపీ జిల్లా ఎన్నికలకు సిద్ధం

కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబీపీపీ) జిల్లా స్థాయి సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయినట్టు ఏబీపీపీ జిల్లా సభ్యుడు పొన్నం శ్రీనివాస్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. 20262028 కాలానికి నూతన కమిటీని సమావేశంలో ఎన్నికల ద్వారా నియమించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ



రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు చల్లా రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారనీ, రాష్ట్ర పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ జనగామ తిరుపతి సభను ఉద్దేశించి మాట్లాడనున్నట్టు తెలిపారు. ఏబీపీపీ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు నుండి బ్రహ్మయ్యను ఎన్నికల అధికారిగా నియమించామని, ఖమ్మం జిల్లా నుండి నగేష్ ఎన్నికల పర్యవేక్షకుడిగా బాధ్యతలు నిర్వహించనున్నారనీ వివరించారు. జిల్లా వ్యాప్తంగా అయ్యప్ప భక్తులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంతో సంస్థ అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## హెల్త్ క్యాంప్ పరిశీలన

కరీంనగర్ హెల్త్,ప్రభాతవార్త:

పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపును అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ప్రజలకు అందిస్తున్న



వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. హెల్త్ క్యాంపులో సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించగా, ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై అవసరమైన సూచనలు అందించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను పాటించడంతో ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ప్రమాదాల సమయంలో ప్రథమ చికిత్స గురించి ప్రజలకు అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రాజగోపాల్, వైద్య సిబ్బంది, ఆరోగ్యశాఖ అధికారులు, పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ కార్మికుల ధర్నా

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 22 న రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ఆర్టీసీ బందును పురస్కరించుకొని శుక్రవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపో ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘ జేఏసి నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మిక సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ఏ హామీని కూడా నెరవేర్చలేదన్నారు. కార్మిక సంఘాలు లేకపోవడంతో కార్మికుల పని గంటలు పెరిగి ఇబ్బంది పడుతున్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 22 నుండి ఆర్టీసీ సమ్మె ఉంటుందన్నారు. దానికి మద్దతుగా బస్ డిపో ముందు ధర్నా నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి చైర్మన్ టిఎస్ సింగ్, వైస్ చైర్మన్ ఎం. రమేష్, కన్వీనర్ గా కే. అశోక్ బాబు, ఎస్. కిషోర్, జి. రమేష్, పిఎస్ రెడ్డి, కో కన్వీనర్ గా డి. ఐలయ్య, ఏ. శ్రీనివాస్, కేసీ పాణి, ఏవి భాస్కర్, ఏ. జోష్ణ, బి. స్రవంతి, జి. వనజ రెడ్డి, ఈఆర్ రావు, ఆర్. కిషోర్, టి. శ్రీనివాస్, బి. రవీందర్, వి. శ్రీలత, ఎస్. రవీందర్ రావు, మీడియా కన్వీనర్ గా బి. తిరుపతి, ప్రచార కార్యదర్శి కే. కిషోర్, ఏం. అశోక్, సంస్కృతిక కార్యదర్శులు ఎస్. సంపత్, టి. శ్రీనివాస్ పాల్గొన్నారు.



## హుజురాబాద్ యువకుడు మహేష్ కు డాక్టరేట్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ దండుగుడుం మహేశ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో అడ్వాన్స్ నెట్ వర్క్ భద్రతపై చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ లభించింది. హుజురాబాద్ పట్టణానికి చెందిన మహేశ్ ఎస్ఆర్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్, ఏఐ విభాగంలో పార్ట్ టైమ్ రీసెర్చ్ స్కాలర్ గా 2021 జూలైలో ప్రవేశం పొందారు. నెట్ వర్క్ భద్రతా రంగంలో ఎస్ డిఎన్ పరిసరాల్లో నెట్ వర్క్ దాడులను గుర్తించడం, నియంత్రించే విధానాలు అనే పరిశోధన అంశంపై ఆయన పి.హెచ్.డి పూర్తి చేశాడు. దీంతో ఎస్ఆర్ యూనివర్సిటీలో ఆయనకు డాక్టర్ ప్రధానం చేశారు. మహేష్ కు డాక్టరేట్ రావడం పట్ల పట్టణానికి చెందిన ప్రముఖులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.

## కందుగుల పి.హెచ్.సి ఆకస్మిక తనిఖీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం కందుగుల ఆరోగ్య ఉప కేంద్రాన్ని శుక్రవారం హుజురాబాద్ ఇంచార్జ్ డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ జి. శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప కేంద్రంలోని రికార్డులను, అందుతున్న వైద్య సేవలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. విధి నిర్వహణలో ఉండాల్సిన ఏఎన్ఎంలు సైదా, సుమలత లు ముందస్తు సమాచారం లేకుండా, విధులకు గైర్హాజరు కావడం పట్ల డాక్టర్ శ్రావణ్



కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాల్సిన సిబ్బంది అందుబాటులో ఉండకపోవడం సరికాదన్నారు. విధులకు గైరాజరైన ఏఎన్ఎంలకు షోకాజ్ నోటీసులు అందించారు. వివరణ సంతృప్తికరంగా లేని పక్షంలో ఉన్నతాధికారులకు నివేదించి తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రజారోగ్య విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు వైద్యం అందించే ఉప కేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటించాలని, లేనిపక్షంలో శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సిహెచ్ఓ సదానందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో బ్లాక్ స్పాట్ లో వాహనాల తనిఖీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రోడ్డు భద్రత పై బ్లాక్ స్పాట్ల వద్ద శుక్రవారం హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణ శివారులోని పరకాల క్రాస్ రోడ్ వద్ద హుజురాబాద్ ఎస్ఐ యూనస్ అలీ తో కలిసి ఆయన తనిఖీలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కొన్ని ప్రాంతాలు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉంటాయని, అటువంటి వాటిని బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు మార్కింగ్‌లు, లైటింగ్ మెరుగుపరచడం, స్పీడ్ లిమిట్‌లు, రోడ్డు మార్కింగ్స్ చేయడం, గుంతలు పూడ్చడం వంటి చర్యలతో రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, కానిస్టేబుల్ కత్తులు నాగరాజు, హోంగార్డు బుర్ర సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ రద్దు కై కృషి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న 26వ రోజు నిరసన దీక్షలో భాగంగా రైస్ మిల్లర్స్, సీడ్ మిల్స్ అసోసియేషన్ పాలకవర్గం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సీడ్ మిల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లూరి ప్రభాకర్ రావు మాట్లాడుతూ... కరీంనగర్ - వరంగల్ జిల్లా కేంద్రాల నుండి చెత్తను హుజురా బాద్ కు పంపడం చాలా దారుణం అన్నారు. రోజుకు 8 టన్నుల చెత్త హుజురాబాద్ లో వేయడం వల్ల హుజురాబాద్ ప్రాంత పరిసరాలన్ని పూర్తిగా కలుషితమవుతాయని, ఈ ప్రాంతంలో నివసించడం కష్టమవు తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డంపింగ్ యార్డ్ ఏర్పాటును రద్దు చేయాలన్నారు. అనంతరం ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్, సీడ్ మిల్స్ అసోసియేషన్ నాయకులు కళ్లెపు మోహన్ రావు, భాస్కర్ రెడ్డి, క్యాస ఉపేందర్, సంపత్ రావు, ఎర్రం రాజన్న, శ్రీనివాస్, సామోదర్ రావు, వీరభద్ర రావు, క్యాస నారాయణ, శ్రీనివాస్, శ్రీకాంత్, సురేందర్ రావు, అఖిలపక్ష నాయకులు ఈశ్వర్ రెడ్డి, రత్నం, ఎడవల్లి కొండల్ రెడ్డి, గుడిపాటి జైపాల్ రెడ్డి, రైతు, ప్రజా సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు, పోల్సాని రామారావు, చందుపట్ల జనార్ధన్, రాజేశ్వర రావు, సమ్మయ్య, లక్ష్మణమూర్తి, ఎల్లయ్య, హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# తేజస్వీ సూర్య వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.....

### ఈ అంశంపై తెలంగాణ బీజేపీ ఎంపీలు నోరు తెరువాలి.....

### టీజేఎస్ మహిళా నేత అరికిల్ల స్రవంతి డిమాండ్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

తెలంగాణ రాష్ట్రంపై అవగాహన లేకుండా తప్పుడు వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయమని తెలంగాణ జన సమితి (టి.జే.ఎస్) మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి అన్నారు. కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలు ప్రజల మనో భావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆమె విమర్శించారు. ఆమె మాట్లాడుతూ,



భారత రాజ్యాంగం ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, దానిపై అపోహలు కలిగించే విధంగా మాట్లాడటం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనేది తెలంగాణ ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితమని గుర్తుచేశారు. అలాంటి చారిత్రాత్మక ఉద్యమాన్ని తక్కువ చేసి చూపే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. అలాగే, పార్లమెంట్‌లో ఇటువంటి వ్యాఖ్యలు చేసినప్పటికీ వాటిని కేంద్రం ఖండించకపోవడం శోషనీయమన్నారు. గతంలో సుష్మా స్వరాజ్, ఎం. వెంకయ్య నాయుడు వంటి ప్రముఖులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తిని పరిగణలోకి తీసుకోకుండా ప్రస్తుత బీజేపీ నాయకులు వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఈ అంశం తెలంగాణ బీజేపీ ఎంపీలు నోరు తెరవకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ అంశంపై స్పందిస్తూ, జనాభా ప్రాతిపదికన సీట్ల పునర్విభజన చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేసే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగే విధంగా కేంద్రం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అరికిల్ల స్రవంతి కోరారు.

# డయాలసిస్ సెంటర్ మంజూరుకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు..

కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ డయాలసిస్ సెంటర్ మంజూరుకు కృతజ్ఞతలు తెలిపారు. కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో డయాలసిస్ సెంటర్ మంజూరుకి ప్రతిపాదించిన నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ బాబు, రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పొన్న ప్రభాకర్ గౌడ్, వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటం కుమారస్వామి ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ, డయాలసిస్ రోగులు దూర ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోవలసి రావడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గమనించి డయాలసిస్ సెంటర్ మంజూరు చేయడం సంతోషదాయకమని తెలిపారు. అనంతరం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ పోలీస్ శాఖ వారు ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించిన, అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తులకు చేయవలసిన సిపిఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఝాన్సీ రాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నవీన్, బాలసాని రమేష్ గౌడ్, పోడేటి బిక్షపతి, ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్, మొండెద్దుల నాగరాజు, తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, చెరిపల్లి రామచంద్రం, గట్టు శ్రీధర్, ఆకినపల్లి బిక్షపతి, మిల్కూరి శ్రీనివాస్, ఆకునూరి సాంబయ్య, పరశురాములు, మోటం రమేష్, గణేష్, డాక్టర్ రాజు, పుల్ల శోభన్, చేరాల రోహిత్, గంధసిరి అనిల్, కిన్నెర కృష్ణమూర్తి, చిలువేరు రవీందర్, వైనాల సాంబయ్య, మనీష్ భాష, బోయిన రమేష్, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి: మాదాసి సురేష్..

కమలాపూర్: ప్రభాత వార్త.

విబీజిరాంజీ బిల్లును రద్దుచేసి పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి, లక్ష్మీ ృపురం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా వామపక్ష పార్టీల నేతలు, సామాజిక కార్యకర్తలు, వ్యవసాయ కార్మికులు పనైనా చూపండి, తిండి అయినా పెట్టండి అనే నినాదంతో పోరాటాలు నిర్వహించిన ఫలితంగా 2005లో యూపీఏ ప్రభుత్వంలో ఏర్పడిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ, బడ్జెట్‌లో కోతలు



విధిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. కోట్లాది మంది ఉపాధి కార్మికుల బ్రతుకులను అపహాస్యం చేసే చర్యలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతూ అనేక రకాలైన ఆంక్షలు పెడుతూ కూలీలు పొద్దస్తమానం పనిచేస్తే కేవలం 100 నుంచి 150 రూపాయల వరకే చెల్లిస్తుందని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంలోకి యంత్రాలు రావడంతో కార్మికులకు పనులు పూర్తిగా తగ్గిపోయాయని, గ్రామాల్లో పనులు లేక అనేకమంది పేదలు పొట్ట చేత పట్టుకొని వలస బాట పడుతున్నారని విబిజి రాంజీ బిల్లును వెనక్కి తీసుకొని ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలని రాష్ట్రాల పైకి నెట్టి కార్మికులను ఉపాధికి దూరం చేయొద్దని ఆయన కోరారు. జిల్లాలో ఉపాధి హామీ పనులు నత్త నడకన జరుగుతున్నాయని అధికార యంత్రాంగం ఉపాధి హామీ పనుల పట్ల పూర్తి శ్రద్ధ వహించి జిల్లాలోని కూలీలందరికీ పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని 200 రోజులకు పని దినాలను పెంచాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా రోజు కూలి 800 ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోరే రంజిత్, డిబీఎఫ్ జిల్లా నాయకుడు మోరే ఐలయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ చిలువేరు బాలరాజు, ఉపాధి హామీ కూలీలు గొర్రె మహేందర్ రెడ్డి, దూలం లింగమూర్తి, మూగల బొమ్మిరెడ్డి, పూజారి సారయ్య, గట్ల మల్లారెడ్డి, కందిరికుంట్ల పాపిరెడ్డి, పల్లపు మొగిలి, మేకల గట్టు మల్లు, కానుల శ్రీనివాస్, గడ్డం సమ్మయ్య, చెరిపెల్లి సాంబయ్య, మార్క సమ్మక్క, పల్లపు కోమల, చెరిపెల్లి సౌందర్య, గడ్డం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి నిర్భయ డెత్ క్లెయిమ్ చెక్ అందజేసిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట గాయత్రి బ్యాంకు ఖాతాదారుడు నాగపురి వెంకటస్వామి ప్రమాదవశాత్తు మృతి చెందగా మృతుడికి ది గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా నామిని భార్య నాగపురి విజయ కి 1లక్ష రూపాయల చెక్కును గాయత్రి బ్యాంకు జమ్మికుంట శాఖలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మధ్య తరగతి వ్యాపార, ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంకు వారు ఋణాలను ఇస్తున్నారని, నామమాత్రపు చార్జీలతో లక్ష రూపాయల ప్రమాద భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యతని నిర్వర్తించగలుగుతున్నారని అన్నారు. వినియోగదారులకు 24 గంటలు ఏటీఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట, పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ ఒడ్డుల మహేంధర్, కౌన్సిలర్లు పోనగంటి రాము, కోలుగురి సురేష్, చింతల శ్రీనివాస్, చుంచు శివ, కందాల రాము తదితరులు పాల్గొన్నారు.



# కొమ్ము అశోక్ ని సన్మానించిన బిజెపి శ్రేణులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణ ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన కొమ్ము అశోక్ ను బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి శ్రేణులు ఘనంగా



సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు మాట్లాడుతూ కొమ్ము అశోక్ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహా రించాడని కొనియాడారు. ఉద్యమంలో విద్యార్థులను సమీకరించి ఎన్నో ఉద్యమ కార్యక్రమాలు చేసాడని తెలిపారు. నాయకత్వ లక్షణాలు వున్న కొమ్ము అశోక్ కు ఉపాధ్యక్ష పదవి రావడం సంతోషమన్నారు. బీజేపీ జమ్మికుంట పట్టణ ఉపాధ్యక్షుడిగా, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైన ఉద్యమించి పార్టీ పటిష్టానికి కృష చేయాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల మాజీ బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మోడ్నె రాజు, పోడేటి అనిల్, బూర్గుపల్లి రాము, రామిడి శ్రీకాంత్ రెడ్డి, మహ్మద్ అంజద్, చల్లూరి ప్రభాకర్, జిల్లెల్ల రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ గా ముద్దమల్ల రవి.....

### ముద్దమల్ల రవిని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో గల దుబ్బ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా ముద్దమల్ల రవీందర్ ను నియమిస్తూ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. దుబ్బ మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ గా ఎన్నికైన రవీందర్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,



సుంకరి రమేష్, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, మొలుగూరి సదయ్య, పిడుగు భాగ్యలక్ష్మి ృ, అశోక్ ప్రవీణ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు సముచిత స్థానం ఇవ్వడం జరుగుతుందని దానికి నిదర్శనం కార్యకర్తగా అంచలంచలుగా ఎదుగుతూ చైర్మన్ గా నియమించబడ్డ రవీందర్ ప్రత్యక్ష సాక్ష ్యం అని అన్నారు. దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించి చైర్మన్ కు అండగా ఉంటామని తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందజేస్తూ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నూతనంగా ఎన్నిక కాబడిన చైర్మన్ ముద్దమల్ల రవీందర్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# డిజిపి తో అవార్డు అందుకొన్న... మహిళా కానిస్టేబుల్.

వీణ వంక, ప్రభాత వార్త:

వీణ వంక పోలీస్ స్టేషన్ లో మహిళ కానిస్టేబుల్ జి.మమత విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు శుక్రవారం డిజిపి శివధర్ రెడ్డి, సి పి గౌస్ ఆలం లు ఆమెకు అవార్డు అందజేశారు.



## డయాలసిస్ సెంటర్ లు మంజూరు చేసిన మంత్రులకు, కాంగ్రెస్ నేత ప్రణవ్ కు పాలాభిషేకం...

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైద్య విషయంలో పేద జీవితాలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటున్నామని, డయాలసిస్ రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వారు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోవడం ఇబ్బందిగా ఉందని గమనించి వారికి ఇబ్బందులు తలెత్తకుండా జమ్మికుంట, కమలాపూర్ దవాఖానలో డయాలసిస్ సెంటర్ లు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మంజూరు చేయించడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం హుజూరాబాద్, జమ్మికుంట, కమలాపూర్ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో డయాలసిస్ కేంద్రాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రులు, ఇంచార్జి మంత్రులకు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇదొక చారిత్రక నిర్ణయమని, పేదలు పరిస్థితి బాగోలేక వ్యాధి బారిన పడితే సుదూర ప్రాంతాలకి వెళ్లి చికిత్స చేసుకోవడం ఇబ్బందిగా మారిందని, ఇప్పుడు ఈనిర్ణయం వల్ల కేవలం హుజురాబాద్ ప్రాంతమే కాకుండా చుట్టు పక్కన ఉన్న ప్రాంతాల ప్రజలకు కూడా ఉపయోగపడుతుందని అన్నారు. వైద్య విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని ఆసుపత్రుల మోలిక సదుపాయాల కోసం నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ జమ్మికుంట హుజూరాబాద్ ప్రధాన ఆసుపత్రులకు చెరొక 15 లక్షలు కేటాయించారని, ఇప్పుడు ఈ సెంటర్లు మంజూరు చేయించారని వారికి హుజూరాబాద్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, మార్కెట్ చైర్మెన్, హనుమాన్ దేవస్థాన చైర్మెన్, పట్టణ, మండల అధ్యక్షులు, మహిళా అధ్యకురాల్లు, సీనియర్ నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు నిర్వహించ తలపెట్టిన ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయండి..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎక్కేటి సంజీవరెడ్డి మాట్లాడుతూ హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా సమావేశం శనివారం నిర్వహిస్తున్నారని, ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ శాఖ అధ్యక్షులు పొన్నం ప్రభాకర్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, ఉద్యమకారిణి శ్రీమతి విజయశాంతి, ప్రొఫెసర్ కోదండ రాము, ప్రొఫెసర్ చింతకాయల కాసిం, ఉద్యమ కారులందరూ ఈ సమావేశానికి హాజరావుతున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తేజస్వి సూర్య పార్లమెంటు వేదికగా ఎంపీ విభజనను భారత్‌పాకిస్తాన్ విభజనతో పోలిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు సరైనవి కాదని, నిజానికి అసలు ఆయన మాట్లాడుతుంటే పక్కనే ఉన్న బిజెపి ఎంపీలు ఏం చేస్తున్నారని, ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుడు శంకరయ్య మాట్లాడుతూ జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద బస్సు సౌకర్యం ఉదయమే ఆరు గంటలకు బస్సు బయలుదేరుతుందని, ఉద్యమకారులు అధిక సంఖ్యలో హైదరాబాదులో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సమావేశంకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణాధ్యక్షుడు మద్దూరి శంకరయ్య, పాతకాల ఓదెలు, మోతే స్వామి, గడ్డం సుదర్శన్, ఇల్లందుల శ్రీనివాస్, ఏబూష ఓదెలు, రచ్చ గణేష్, మాజీ ఎంపీటీసీ రజినీకుమార్, కొంగరి రవీందర్, మారుమూల రాజేందర్, ఎర్రన్న బొల్లవేణి, ఎజ్జ తిరుపతి, బిట్ల శ్రీనివాస్, బిట్ల రమేష్, ఇమ్మడి రాజు, పోశాల వెంకన్న, చేరాల వైకుంఠం, శనివారపు సంపత్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## డయాలసిస్ సెంటర్ లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ పార్టీపార్టీ ఇంచార్జి ల చిత్ర పటాలకు పాలాభిషేకం..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర్ రాజ నరసింహ, పొన్నం ప్రభాకర్, దిద్దిళ్ళ శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు చిత్ర పటాలకు శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య విషయంలో పేద జీవితాలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటున్నామని, డయాలసిస్ రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వారు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోవడం ఇబ్బందిగా ఉందని గమనించి వారికి ఇబ్బందులు తలెత్తకుండా జమ్మికుంట, కమలాపూర్ దవాఖానలో డయాలసిస్ సెంటర్ లు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మంజూరు చేయించడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇదొక చారిత్రక నిర్ణయమని,ే ఎదలు పరిస్థితి బాగోలేక వ్యాధి బారిన పడితే సుదూర ప్రాంతాలకి వెళ్లి చికిత్స చేసుకోవడం ఇబ్బందిగా మారిందని, ఇప్పుడు ఈనిర్ణయం వల్ల కేవలం జమ్మికుంట ప్రాంతమే కాకుండా చుట్టు పక్కన ఉన్న ప్రాంతాల ప్రజలకు కూడా ఉపయోగపడుతుందని అన్నారు. వైద్య విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని ఆసుపత్రుల మోలిక సదుపాయాల కోసం నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ జమ్మికుంట హుజూరాబాద్ ప్రధాన ఆసుపత్రులకు చెరొక 15 లక్షలు కేటాయించారని, ఇప్పుడు ఈ సెంటర్లు మంజూరు చేయించారని వారికి హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, దుబ్బ మల్లన్న చైర్మన్ ముద్దమల్ల రవి, పొన్నగంటి మల్లయ్య, దేశిని కోటి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ చందా రాజు, శ్రీపతి నరేష్, దిడ్డి రాము, ఎగిత అశోక్, పొనగంటి విష్ణు, యాట్ల అశోక్, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్యలక్ష్మి ్మ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సలీం, పొనగంటి మధు, పాత ప్రసాద్, దేశిని శ్రీనివాస్, పాతకాల ప్రవీణ్, అశోక్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ తల్లి కనకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి స్వగ్రామం మడిపల్లిలో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కనకమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి రాము, కోలుగురి సురేష్, కోలుగురి సురంజన్, చింతల శ్రీనివాస్, పోలు బిక్షపతి, పోల్నేనీ వేణుగోపాల్, మంద రాజేష్, కందాల రాము, చింటూ పాల్గొన్నారు.



## వావిలాలలో ఘనంగా కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలోని శుక్రవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో గీత కార్మికుల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖికాటమయ్య రక్షణఖి కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎక్సైజ్ శాఖ అధికారులు



ముఖ్య అతిథులుగా పాల్గొని, వావిలాల, చుట్టుపక్కల గ్రామాల గీత కార్మికులకు ప్రభుత్వం మంజూరు చేసిన అత్యాధునిక రక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ అధికారులు మాట్లాడుతూ, తాటి చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా ఈ కిట్లు కార్మికులకు రక్షణ కవచంలా పనిచేస్తాయని, ప్రతి ఒక్కరూ వీటిని విధిగా ఉపయోగించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ కొండ అర్జున్ మాట్లాడుతూ, గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఇటువంటి చర్యలు అభినందనీయమని అన్నారు. గ్రామ గీత కార్మికులందరూ ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో మునిసిపాలిటీ ఉద్యోగుల నిరసన

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు శుక్రవారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యచరణ సమితి మరియు తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నా భోజన విరామ



సమయంలో అన్ని విభాగాల ఉద్యోగులు నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ ఫోరం జిల్లా వైస్ ప్రెసిడెంట్ రావుల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులందరికీ స్మార్ట్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన 63 డిమాండ్లను తక్షణమే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. ఈ నిరసనలో మున్సిపాలిటీకి చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో పోషణ్ పక్వాడ్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలను అంగన్వాడి స్కూల్లో చేర్పించడానికి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల వెంకటేష్, అంగన్వాడి టీచర్లు భోగ కరుణ, గంగారపు తిరుపతమ్మ, నమ్మిన్ల కవిత, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశ కార్యకర్తలు సునీత, లత, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

